TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 24 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 199 | పేజీలు 11 | వెల : 6/-

## మెట్రో తరహాలో ఆదాయ మార్గాలు

**రవాణా శాఖ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలి**

**అంతర్గత ఆదాయం వనరులు పెంపొందించుకునే మార్గాలను అన్వేషించాలి**

**వాస్తవ పరిస్థితిలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

అదనపు ఆదాయం వచ్చేలా వినూత్న మార్గాలను అన్వేషించాలని రవాణా శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం డాక్టర్ బి. అంబేద్కర్ సచివాలయంలో రవాణా, బిసి సంక్షేమ శాఖల పద్దులపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహాలక్ష్మి కార్యక్రమం అమల్లో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. మిగతా 11లో..





## బీఆర్ఎస్‌పై అసంతృప్తి లేదు

**పార్టీ మారుతున్నట్లు వస్తున్నవి వదంతులు మాత్రమే: గుత్తా**

**అమిత్‌కు నల్లగొండ లేదా భువనగిరి టికెట్ అడుగుతున్నా**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

బీఆర్ఎస్ అధిష్టానంపై తాను అసంతృప్తిగా ఉన్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నవి వదంతులు మాత్రమేనని, కాంగ్రెస్ పార్టీకి తాను గతంలో ఎంత దూరంలో ఉన్నానో ఇప్పుడు కూడా అంతే దూరం పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాసన మండలిలోని చైర్మన్ ఛాంబర్‌లో గుత్తా మంగళవారం మీడియాతో ఇష్టాగో ష్టిగా మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో సహా తనకు ఎవరితోనూ విభేదాలు లేవన్నారు. తనకు మరో నాలుగేళ్ల పదవీ కాలం ఉందని, ప్రత్యక్ష రాజకీయాలకు కూడా దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ కేడర్‌ను కాపాడి పార్టీకి అండగా నిలబడేందుకు తన కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు సుఖేందర్‌రెడ్డి వెల్లడించారు. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎక్కడ అవకాశమిచ్చినా తన కుమారుడు పోటీ చేస్తాడని, అతనిది అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం అని పేర్కొన్నారు. తన కుమారుడికి పార్టీ టికెట్ అంశంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని గుత్తా వెల్లడించారు. నల్లగొండ, భువనగిరిలో బీసీలకు అవకాశ మిచ్చినా గెలుపు కోసం సహకరిస్తామన్నారు. నల్ల గొండ నుంచి సోనియా గాంధీ పోటీ చేసినా ఆమె పై పోటీకి తన కుమారుడు అమిత్ సిద్ధంగా ఉన్నా డని చెప్పారు. తన కుమారుడికి టికెట్ ఇవ్వకున్నా పార్టీ మారే ప్రసక్తే లేదని గుత్తా స్పష్టం చేశారు.

**ఫిర్యాదులు ప్రివిలేజ్ కమిటీకి..**

ముఖ్యమంత్రిపై సభ్యులు చేస్తున్న ఫిర్యాదులను ప్రివిలేజీ కమిటీకి పంపిస్తానని గుత్తా వెల్లడించారు. కేటీఆర్ తన నివాసానికి రావడం సాధారణ రాజకీ య ప్రక్రియలో భాగమని పేర్కొన్నారు. నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తన సొంత జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వచ్చే శాసన మండలి సమావేశా లను పాత భవనంలో జరిపేందుకు ఏర్పాట్లు జరు గుతున్నాయన్నారు.

## హామీలన్నీ అమలుచేస్తాం

**మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి శ్రీధర్ బాబు.. వచ్చే నెల నుంచి ఉచిత విద్యుత్ : మంత్రి కోమటిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌ది మంచి మ్యానిఫెస్టో అని ప్రజలు ఆదరించారని తెలిపారు. అధికారంలోకి రాగానే ఆ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు దిశగా అడుగులు వేశామని చెప్పారు. రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ కవరేజి రూ.10 లక్షలకు పెంపు అమల్లోకి తెచ్చామని గుర్తుచేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు తొందరపాటుతనంతో కూడుకున్నవని విమర్శించారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ నెరవేరబోతుందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వంద రోజుల్లో హామీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. కేసీఆర్ నిర్వాకంతో రాష్ట్రం గుల్ల కావడంతో హామీల అమల్లో కాస్త జాప్యం జరుగుతున్నదన్నారు. నిరుద్యోగ భృతి మొదలు డబుల్ బెడ్ రూం ఇండ్ల వరకు హామీలను బీఆర్ఎస్ విస్మరించిందని విమర్శించారు. అలాంటి బీఆర్ఎస్ ప్రజలను రెచ్చగొడుతున్నదనీ, అదే పని గతంలో కాంగ్రెస్ చేసి ఉంటే కేసీఆర్ ఫాం హౌజ్ దాటకపోయే వారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదనీ, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమని హెచ్చరించారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమా లపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**రాష్ట్ర కాంగ్రెస్ మ్యానిఫెస్టో సహకారం తీసుకుంటాం : ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మెన్ ప్రవీణ్ చక్రవర్తి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మంచి మ్యానిఫెస్టోను అందించడంతో దాన్ని రాష్ట్ర ప్రజలు విశ్వసించారని ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మెన్ ప్రవీణ్ చక్రవర్తి తెలిపారు. మ్యానిఫెస్టో అంటే ప్రజలకు దగ్గరగా, అమలుకు నోచుకునే విధంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. పబ్లిక్ ఫ్రెండ్లీగా, క్రోనీ క్యాపిటల్‌కు దూరంగా ప్రజావసరాలకు దగ్గరగా ఉండాలని చెప్పారు. ఏఐసీసీ మ్యానిఫెస్టో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం నేతృత్వంలో రూపొందుతున్నదని తెలిపారు. దీని కోసం తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ సహకారం తీసుకుంటామని చెప్పారు. ప్రతి రాష్ట్రం వెళ్లి ప్రజలు, నిపుణుల నుంచి సూచనలు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్యంలో మ్యానిఫెస్టో ఒక ముఖ్యమైన సాధనమని చెప్పారు. పౌర సమాజ నిపుణులు, సామాన్య ప్రజలతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ సమావేశంలో పలు విషయాలపై చర్చించినట్టు తెలిపారు. ఈ చర్చల నుంచి ఒకట్రెండు సూచనలు ఏఐసీసీ మ్యానిఫెస్టోలో వెళతాయని చెప్పారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి దీపదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీ ఖాన్, ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఎట్టకేలకు నెగ్గిన భువనగిరి మున్సిపల్ అవిశ్వాస తీర్మాణం

8లో..


**అవిశ్వాసానికి మద్దతుగా 31 మంది కౌన్సిలర్ల మద్దతు**

**బిఆర్ఎస్ మెజార్టీ కౌన్సిలర్ల మద్దతుతో కదిలిన చైర్మన్, వైస్ చైర్మన్ పీఠం**

## సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

**ప్రొటోకాల్, వ్యక్తిగత భద్రత అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి**

**రాజకీయ ప్రాధాన్యత లేదంటూ స్పందించిన ఎమ్మెల్యేలు**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు), మాణిక్‌రావు (జహీరాబాద్), కొత్త ప్రభాకర్‌రెడ్డి (దుబ్బాక) జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయన్ను కలిసారు. నియోజకవర్గంలో తాము ఎదుర్కొంటున్న ప్రొటోకాల్, పోలీసు ఎస్కార్ట్, వ్యక్తిగత భద్రత తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. అయితే ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. మీడియాలోనూ వీరి భేటీ వైరల్ అయ్యింది. దీంతో ఎమ్మెల్యేలు స్పందించారు. తమ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు కొనసాగేలా చూడాలని సీఎంను కోరినట్లు కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. గతంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు అంశాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. రేవంత్‌తో కేవలం మర్యాదపూర్వకంగానే భేటీ అయినట్లు మాణిక్‌రావు తెలిపారు. తాము ముఖ్యమంత్రిని కలవడంపై విపరీతార్థాలు తీయొద్దని, ప్రధాన మంత్రి మోదీని రేవంత్‌రెడ్డి ఎలా అభివృద్ధి పనుల కోసం కలిశారో తాము కూడా అదే విధంగా కలిసినట్లు మహిపాల్‌రెడ్డి వివరించారు. మిగతా 11లో..

## దేవాలయ భూముల్లో కాటేజీలు

**టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు : ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

దేవాలయ సందర్శకులకు సౌకర్యాలు కల్పించడంలో భాగంగా ఆలయ భూముల్లో కాటేజీలు నిర్మించి టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చివాలయంలో ఆయన అధ్యక్షతన దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖల బడ్జెట్ అంచనాల ముందస్తు సమీక్ష సమావేశం జరిగింది. దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ, పర్యావరణ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి విస్తత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆదాయం లేని దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు. ప్రధానంగా అటవీ శాఖతో కలిసి టెంపుల్ టూరిజాన్ని, ఎకో టూరిజంతో కలిపి టూరిస్ట్ సర్క్యూట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నాగోబా, మేడారం లాంటి గిరిజన జాతరలకు సంబంధించి దేశ, విదేశీ పర్యాటకులను మిగతా 11లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
24-01-2024

2

## మండల మహిళా సభ్యులకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో మహిళా సంఘం సమాఖ్య సమావేశం సుతారీ లక్ష్మి అధ్యక్షతన మంగళవారం డిపిఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను ఆరోగ్య విషయాలపై జెండర్ విషయాలపై మహిళా సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకుని ఓటు హక్కు వినియోగం గురించి వారికి అవగాహన కల్పించారు. డిపిఎం బ్యాంకు లింకేజీ రవీందర్ మాట్లాడుతూ మండలంలో 100% బ్యాంకులోను పూర్తిచేయాలని 21 కోట్ల టార్గెట్ ఉండగా 18 కోట్లు సాధించడం జరిగింది. అలాగే సంఘాలలో ఓడి ఎన్ పి ఏ లేకుండా చూడాలని సూచించారు. బాలికల జాతీయ దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ నుండి శారదా మాట్లాడుతూ జెండరు గురించ బాల్య వివాహాలు ఆరోగ్యం గురించి వారిపై జరిగే అన్యాయాల గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. పి ఎం ఎఫ్ ఎం ఈ గురించి ఏపిఎం రాజేందర్ మాట్లాడుతూ జీవనోపాదుల గురించి వారికి కలిగే లాభాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఏపిఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, సాయిలు, బాగయ్య, స్వామి, సంఘాల సభ్యులు, మండల సమాఖ్య అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు.

## హత్య చేసి సమాధి చేసిన కుటుంబ సభ్యులు

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కథనం



టైమ్స్ ఆఫ్ వార్త చేగుంట మెదక్

మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో దారుణంగా హత్య చేసి సమాధి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కుటుంబ సభ్యులు ఒకరిని హత్య చేసి, హత్యను సహజ మరణంగా చిత్రీకరించి,అంతక్రియలు నిర్వహించారు.పద్దెనిమిది నెలల తరు వాత హత్య విషయం వెలుగులోకి వచ్చింది.గాంధీ ఆసుపత్రి వైద్యుల సమక్షంలో సమాధిని తవ్వి మృత దేహాన్ని బయటకు తీసి,అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.చేగుంట పోలీసులు కు టుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చెల్లెను వివాహం చేసుకున్నాడని అన్నను హత్య చేసిన దుండగుడు



టైమ్స్ అఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో నవాబ్ పేట గల్లీకి చెందిన ఉదయ్ స్థానిక యువతీని ప్రేమ వివాహం చేసుకొని హైదరాబాద్ వెళ్లి పోయారు. సోమవారం రాత్రి అమ్మాయి పెళ్లి చేసుకొని వెళ్ళిపోయినా విషయాన్ని అమ్మాయి సోదరుడు అంజిత్ కు తెలువడంతో కోపంతో రగిలి పోయిన అంజిత్, ఉదయ్ ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో ఉదయ్ వాళ్ళ అన్న నగేష్ 26 ను కోపంతో అంజిత్ కత్తి తో దారుణంగా పొడిచాడు. అనంతరం ఉదయ్ ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృత్తి చెందాడు. నిందితుడు పరారిలో ఉన్నట్లుగా డి ఎస్ పి పనిధర్, పోలీసు సిబ్బంది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లిపెల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వతంత్ర సమర వీరులలో అగ్రగన్యుడని అలుపెరగని పోరాటంలో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.

## నేడే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీల తో పాటు జడ్పిటిసి తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మండలంలోని ఆయా శాఖల అధికారులు సంబంధిత నివేదికలతో సకాలంలో హాజరై మండల పరిషత్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆదర్శ నగరంగా ఖమ్మం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, అధికారులతో నగర అభివృద్ధి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్ గా వుండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మం కు పేరు రావాలని, ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ. 113 కోట్ల 24 లక్షలతో 574 పనులు చేపట్టినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా, 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ. 24 కోట్ల 72 లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ. 45 కోట్ల 7 లక్షలతో 48 పనులు మంజూరుకాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ. 28 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయగా, ఇంకనూ రూ 5 కోట్ల 61 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా ఈ సంవత్సరం డిఎంఎఫ్టి క్రింద రూ. 10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 2 కోట్లు, 15వ ఆర్థిక సంఘం టైడ్ ద్వారా రూ. 3.70 కోట్లు 13 పనులకు మంజూరు కాగా, 3 పనులు పూర్తి అయినట్లు, 2 పనులు పురోగతిలో ఉండగా, 8 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. గత 5 సంవత్సరాల్లో ట్యాక్సుల ద్వారా రూ. 110.53 కోట్లు, అద్దెల ద్వారా రూ. 3.78 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 5.10 కోట్లు, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అనుమతుల ద్వారా రూ. 92.56 కోట్లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా రూ. 3 కోట్లు, పట్టణ ప్రగతి గ్రాంట్లు రూ. 55 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ. 122.84 కోట్లు, నీటి పన్ను ద్వారా రూ. 13.01 కోట్లు, మొత్తంగా రూ. 405.82 కోట్ల రెవిన్యూ వచ్చినట్లు ఆయన అన్నారు. 2023-24సంవత్సరానికి రూ. 3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటి వరకు రూ. 1751 లక్షలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా, రూ 3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. నగర పాలక సంస్థ లో 385 రెగ్యులర్ పోస్టులకు గాను 229 మంది పనిచేస్తున్నట్లు, 156 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1013 మంది వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ. 196.35 లక్షలు చెల్లిస్తున్నట్లు మంత్రి అన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే వుంటున్నారా, లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పీ భూమి ఏ ఏ అవసరాలకు ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం, ఖానాపురం, మున్నేరు, ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి, నిర్మాణాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత వుందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్ లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల దయవల్ల మంచి పొజిషన్ వచ్చిందని, ఈ పొజిషన్ లో మనం చేసే కష్టం వల్ల మంచి పేరు రావాలని, మనకు సంతృప్తి కలగాలని ప్రజలకు సౌకర్యాలు మెరుగుడాలని మంత్రి అన్నారు. అధికారులు స్వేచ్ఛ గా, స్వతంత్రంగా, ఒత్తిడి లేకుండా పనిచేయాలని, నిబద్ధతతో నగర అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కర్తవ్య బోధ్ దివస్



టైమ్స్ ఆఫ్ వార్త- బిబిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో యస్సీ వాడ ప్రాథమిక పాఠశాల నందు నేతాజీ జయంతి వేడుకలు కర్తవ్య బోధ్ దివస్ గా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ నేతాజీ వలె దయ గుణం కలిగి ఉండాలి అని, చిన్నతనం నుండే ఇతరుల పట్ల జాలి, ప్రేమ, దేశ భక్తి కలిగి ఉండి శక్తివ%శీ%తమైన యువత గా తయారు కావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అదే విధంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ కుతంత్రాలకు వ్యతిరేకంగా నేతాజీ చేసిన పోరాటం, స్వాతంత్ర సాధనలో నేతాజీ కృషి గురించి చెపుతూ తెల్లోడి పాలిట సింహ స్వప్నం నేతాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తపస్ డివిజన్ కార్యదర్శి ఏన్నువార్ రాజ్ కుమార్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్, తపస్ బాధ్యులు శేఖర్ చౌహాన్, కిలిగిరి విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పరిధిలోని తిమ్మినేనిపాలెం కాలనీ పాఠశాల విద్యార్థులకు ఖమ్మం తనికెళ్ళ లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, గిఫ్ట్ ప్యాక్ లను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎం.పి.పి కోపూరి పూర్ణయ్య, సర్పంచ్ దమ్మాలపాటి శ్రీదేవి మరియు గ్రామపెద్దలు నంద్యాల అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సహాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం నిర్వహించిన గ్రేస్ సర్వీస్ సొసైటీ వారిని అభినందించారు.ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు టి.సహదేవ్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయురాలు జి.రమాదేవి పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బిక్షం ఉపాధ్యాయులు ఎన్.కిషోర్, ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజు,బండ్లసర్వేశ్,బండ్ల జీవనజ్యోతి, ఉషా, తైదల జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కథల పుస్తక ముద్రణకు య లమద్ది వెంకటేశ్వర్లు( వైవి,) ఆర్థిక సహాయం గొప్ప అభినందనీయం

ప్రధానోపాధ్యాయులు శంకరరావు.




టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

తెలుగు రెండు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ" ఆరవ వార్షికోత్సవ సందర్భంగా వారం వారం నిర్వహించిన కవితల పోటీలు మరియు వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కథల పోటీలలో బహుమతి పొందిన కథలు, కవితలతో పుస్తకం రానున్న సందర్భంగా, పుస్తక ముద్రణకై ఆ సంస్థ సభ్యులు అడగగానే సహృదయంతో స్పందించి 15 వేల రూపాయలను చెక్కును సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్ , రాచమళ్ళ ఉపేందర్ కి హెచ్.ఎం. శంకర్రావు మరియు వై.వి చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా "అక్షరాల తోవ" బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ వైవి యొక్క దాతృత్వాన్ని అనేకసార్లు విన్నాము. కానీ మాకు చేసిన ఈ సహాయంతో చూశాము .వారికి సాహిత్య మీద ఉన్న అభిలాష, ప్రోత్సాహం మా సంస్థ ఎన్నటికీ మర్చిపోదు. వారికి మా సంస్థ తరపున మరియు ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వై.వి గారు మాట్లాడుతూ నేను కథలు కవితలు రాయలేను కానీ రాసేవాళ్లంటే ఎనలేని ఇష్టం అందుకే అక్షరాల తోవ చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకున్నాను .వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించగలిగినందుకు సంతోషంగా ఉంది అన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు గారు, సయ్యద్ షఫీ, ఉరిమళ్ళ సునంద, పునాటి వెంకటేశ్వర్లు, నారాయణ రావు, సోలా శ్రీనివాసరావు, ఉస్మాన్ అలీ, రమేష్, బ్రహ్మం, ఉషా కుమారి, సోలా శ్రీనివాసరావు, రమేష్, ప్రభాకర్, ప్రవీణ్,పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సోదరుని తనయుడి వివాహానికి రేవంత్ రెడ్డి దంపతులకు ఆహ్వానం

- కుటుంబ సమేతంగా ఇంటికి వెళ్లి శుభలేఖ అందజేత



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహానికి, రిసెప్షన్ కు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం సీఎం నివాసానికి వెళ్లి శుభలేఖను అందజేశారు. తప్పకుండా వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులకు ఆశీర్వాదాన్ని అందజేయాలని సీఎం దంపతులను వారు కోరారు.

TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 3



# కల్లుగీత గౌడ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ, మాజీ మహబూబాద్ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్**





టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో గౌడ కార్మిక సంఘం ఆత్మీయ సమ్మేళనం మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి లక్ష్మీ సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ గౌడ సమస్యల గురించి మాట్లాడుతూ సందర్భంగా ఇప్పుడు అంటే ఇస్త్రీ తెల్ల చొక్క వేసుకుంటున్నాము, కానీ మునుపు చినిగిన చొక్కలతో ఉండే వాళ్ళము. కానీ అని విధాలుగా ముందు ఉండి, ఎదిగి అంచెలంచెలుగా ఎదిగి చూపించాలి అన్నారు. మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ (మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్) విచ్చేసి ఈ యొక్క క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాల నుండి విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచే కొన్ని కొన్ని కార్యక్రమాలు చేస్తూ గౌడ కులానికి ఏదో విధంగా సహాయం చేయాలనే తపనను, చిన్ననాటి నుండే ఉన్న ఈ తపనని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుండటం చూసిన నేను ఏదో చేయాలని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ అన్న గారితో కలిసి ఈ చిన్ననాటి నా ప్రయత్నాన్ని క్యాలెండర్ ఆవిష్కరణ మరియు ఆత్మీయ సమ్మేళనంగా మండల, డివిజన్, జిల్లా నాయకులతో కలిసి మమేకమై రాష్ట్ర నాయకులతో మాట్లాడి ఈ చిన్న నా ప్రయత్నాన్ని అందరు కలిసి విజయవంతం చేయడానికి వచ్చిన నా మిత్రులకు ధన్యవాదాలు. మనకు ముందు నుంచే ఉన్న చరిత్రను బట్టి మన గౌడ చరిత్ర ఎంత గొప్పదో ఊహించుకోవచ్చు. దేశాన్ని పాలించి, ఒక రాజ్యాధికారం చేసిన జాతి మనది కావున మనమందరం కలిసికట్టుగా ఉండి, ముందుండి ప్రతి విషయాన్ని మన సంఘానికి మేలు చేసే విధంగా చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని సమ్మయ్య గౌడ్ ముగించారు. అలాగే ఈ గౌడ సంఘాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సర్దార్ పాపన్న గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ సావిత్రి, కాల్లుగీత కార్మిక సంఘం,గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, శాసనసభ్యులు వారి మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మహబూబాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు యామగాని వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ ఎడిటర్ దొంతు రమేష్ గౌడ్, గౌడ సంఘం జేఏసీ చైర్మన్, సురుగు రాజేష్ గౌడ్, దీకొండ వెంకన్న గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ ఎంపీటీసీ, కదిర సురేందర్ గౌడ్ మాజీ జడ్పీటీసీ మరియు ఎంపీపీ కేసముద్రం, బండారు వెంకన్న మాజీజడ్పీటీసీ, బండారు దయాకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, సర్పంచ్, మాచర్ల రమేష్ గౌడ్ సర్పంచ్, అన్నారం సర్పంచ్ కథిర స్రవంతి , మోడెమ్ వెంకటేశ్వర్లు, చితానూరి వెంకన్న, వెంకటేష్ గౌడ్, చిర్ర యాకయ్య గౌడ్, మాచర్ల ప్రసాద్, బండారు గోపమ్మ మాజీ సర్పంచ్, కలందర్, ఉస్మానియా యూనివర్సిటీ శ్రవణ్, చీకటి వీరద్రి, గౌడ సంఘ నాయకులు అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు అలాగే యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మాక్లూర్ లో ఘనంగా నేతాజీ 127వ, జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ కేంద్రములో స్టానిక సర్పంచ్ బోయనియల్లి అశోక్ రావు,గ్రామస్తులతో కలిసి నేతాజీ శుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భముగా ఆయనమాట్లాడుతూ,శుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23 కటాక్ లో జన్మించారని ఆయానొక నినాదమని అన్నారు.సాయుధాపోరాటంద్వారా ఆంగ్లేయులను దేశం నుండి ను తరిమికోట్టవచ్చని నమ్మి ఆచరనలో పెట్టిన వ్యక్తి అన్నారు.ఆయన రెండు సార్లు జాతీయ కాంగ్రేస్ కు అధ్యక్షునిగా ఎన్నికయ్యారని, గాంధీతో సిద్ధాంతం పరంగా విబేధించి, ఆ పదవికి రాజీనామా చశారాని అన్నారు.ఆయన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వతంత్ర్యం తీసుకరావడములో కీలక పాత్ర పోషించాని అన్నారు.కార్యక్రమములో సర్పంచ్ అశోక్ రావు తోపాటు, కాంగ్రేస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,వీడిసి అధ్యక్షులు కమ్మరి నరేందర్ మండల కొఆప్షన్ మెంబర్ కోక హైమద్గ్. గ్రామ పెద్దలు లక్మి నారాయణ, దర్గల సాయిలు, క్రిష్ణరావు, లక్మన్, నరేష్ యాదవ్, ఎడపల్లి అబ్బులు, కుడుకల రాజు, రవికాంత్, పవన్, తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 1వతేదీ నుండి 7వతేదీ వరకు పశు గర్బకోశ వ్యాది చికిత్సా శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**




టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల – హైదరాబాద్, పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ చాంబర్లో పశువైద్య శిభిరంకు సంబంధించి రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పశువైద్య శాఖ అధికారి వేణుమనోహర్‌రావు మాట్లాడుతూ "జాతీయ సేవా పథకం"లో భాగంగా మధిర పరిసర ప్రాంతాలలో 01-02-2024 నుండి వారం రోజులు "పశు వైద్య శిబిరాలు" నిర్వహించబడుతయాని శిభిరంలో నిపుణుల్కైన అధ్యాపక బృందం, పశు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పశు వైద్య శిబిరాల నిర్వహణ కార్యక్రమాన్ని సిద్దినేని గూడెం గ్రామం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క "ప్రారంభోత్సవ" చేస్తారన్నారు. శిభిరంలో ప్రధానంగా పిండ మార్పిడి ప్రక్రియ, రాజశ్రీ కోళ్ల పంపిణీ, ఖనిజ లవణాల మిశ్రమం, వివిధ రకాల వ్యాధుల చికిత్స) ఫిబ్రవరి 1వతేదీ నుండి 7వతేదీ వరకు పశు గర్బకోశ వ్యాది చికిత్సా శిబిరాల నిర్వహించి సూచనలు అందచేస్తారన్నారు. పశువైద్య శిభిరంలో ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రిన్సిపాల్ వెటర్నరీ కాలేజీ, డాక్టర్ వెంకటరమణ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గైనకాలజిస్ట్, ప్రొఫెసర్ డాక్టర్ అనుమోలు విజయ్ , సంయుక్త సంచాలకు డాక్టర్ వేణుమనోహర రావు తదితరులు పాల్గొంటారన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు వరం కల్యాణ లక్ష్మి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి ఒక వరం లాంటిదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న కల్యాణలక్ష్మి పథకం పెళ్లి చేసిన ఆడబిడ్డ కుటుంబానికి భారం కాకుండా ఆర్థిక సహాయం కింద లక్ష నూటపదహారు రూపాయల విలువ గల చెక్కులను నగరంలో అరవై తొమ్మిది మంది లబ్దిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, న్యాలం రాజు, ప్రవళిక, మమత–ప్రభాకర్, సుదీర్, వినోద్, మాస్టర్ శంకర్, వెల్డింగ్ నారాయణ, నార్త్, సౌత్ మండలం ఎమ్మార్వో లు, ఆర్ ఐ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ స్ పార్టీకీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చేతుల మీదుగా పార్టీలోకి ఆహ్వానం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని 15వ వార్డు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జనరల్ సెక్రెటరీ జాఫర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారంటీ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి పథంలోకి వెళ్తున్నందున బీఆర్ఎస్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో షేక్ అప్సర్, షేక్ ఖాజామయుద్దీన్, షేక్ ఇమామ్, రసూల్ ఖాన్, సద్దాం ఖాన్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం




టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో గల వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మెర్సి మాట్లాడుతూ.ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, పుష్పలత, చిన్న, తదితరులు ఉన్నారు.

## 26న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య**




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఈనెల 26న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివకుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు హనుమాన్లు, ఐఎఫ్టియు నాయకులు రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గత మూడు సంవత్సరాల క్రితం పార్లమెంట్ సాక్షిగా తెచ్చిన కార్మిక కోడులు వ్యవసాయ నల్ల చట్టాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాదులో ఈ నెల 26న ఉదయం11:30 గంటలకు ఐటిఐ నుంచి పాత కలెక్టరేట్ ధర్నా చౌక్ వరకు ట్రాక్టర్లు, బైక్లు, ఆటోలతో ప్రదర్శన ఉంటుందన్నారు. కార్మికులు ఇతర వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబు తనయుడు నారా లోకేష్ 41 జన్మదిన వేడుకలను మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.యువ గళం కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్లో 3500 కి.మీ. పాదయాత్ర నిర్వహించి, అశేష ప్రజల ఆధారాభిమానాలు పొందటమే కాకుండా పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తున్న యువ కెరటం నారా లోకేష్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషిస్తారని,రాజకీయాల్లోకి రాబోయే యువతకి లోకేష్ ఆదర్శంగా నిలుస్తారని అన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సాధినేని.హనుమంతరావు, నంద మూరి.సత్యనారాయణ,మైనేని రవికుమార్,తూము పురుషోత్తం,కరివేద పిచ్చయ్య, చంద్ర. ప్రసాద్,మామిళ్ళ.నర్సింహారావు,కొండలరావు,బొగ్గవరపు.రామచంద్రయ్య,మండే పూడి గోర్కెమంద నరేందర్,సాదం నాగేశ్వరరావు,కుర్రం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించి ప్రయోజకులు అవ్వాలి

**చదువుతోపాటు నైపుణ్యాలను కూడా పెంచుకోవాలి**

**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

అన్ని రంగాల్లో రాణించే సత్తా కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సుకు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు చదువుల్లో రాణించేలా వారికి కొత్త మేలుకోవలతో, పాటు అవగాహన,స్ఫూర్తి నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఉందన్నారు. మనం గ్రాడ్యుయేషన్ పూర్తి అయ్యాక మనం ఎక్కడ జీవించినా కూడా మనకు ఆవిద్యే జీవనాధారం అవుతుందన్నారు.ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. నేడు దేశ విదేశాల్లో విద్యలో రాణించిన వారికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ గొప్ప గొప్ప ఉద్యోగాల్లో అవకాశాలు వస్తున్నాయన్నారు. చిన్నతనం నుంచే తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన విద్యను అభ్యసించి గొప్ప విద్యావంతులుగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, కంప్యూటర్ శిక్షణ,మధ్యాహ్న భోజనం,ఉదయం టిఫిన్,ఇలా అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని చదువుల్లో మంచిగా రానిచ్చి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,ఊరికి,మంచి పేరు తీసుకొచ్చేలా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి కృష్ణకుమారి,ఉపాధ్యాయులు మంజుశ్రీ,మధు,లక్ష్మణ్,రాజ్యశ్రీ,కరుణ, సృజన, సుమిత్ర,రాములు, విజయ్,సేవ్యా, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు పద్దం వినోద్,బానోత్ కుమారి, కీశరి శాంతమ్మ, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు రమణ, గాదె శివ ప్రసాద్, కుదుమూరు దయాకర్, బొర్రా సురేష్, ఫజల్ బక్స్,మాజీ సర్పంచు రుక్మిణి, బడుగు కృష్ణవేణి,వసీమ్,ఇమ్రాన్,మెకానిక్ చారి,శంకర్,చాపలమడుగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 4



# లోపాల పుట్ట నూతన విద్యా విధానం

**జిల్లా కార్యదర్శి సుధాకర్**

**నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కొత్త విధానాల పేరుతో పాత సంస్కృతికి స్వస్తి పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ, నేటితరం విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కొత్త విధానాలను అమలు చేయాల్సింది పోయి నూతన విద్యా విధానం పేరుతో అనాగరిక చర్యలను తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యా విధానాన్ని ఖండిస్తున్నామని సీ పీ ఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లో రైల్వే స్టేషన్ వద్ద ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యాలయం ముందుట జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అంజలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉండాలి తప్ప వాళ్ళ కాళ్ళకు సంకెళ్ళుగా మారకూడదని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి అంతకంటే అనాగరిక విధానాన్ని విద్యార్థులకు బోధించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న నేటి రోజుల్లో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నూతన విద్యా విధానాన్ని అమలు పరచాల్సి ఉండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానం పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని ఆరోపించారు. నూతన విద్యా విధానం అంటూ కొత్త పేరుతో విద్యార్థులను మోసం చేసే ఈ చర్యలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం కంటే పాత విధానమే ఎంతో మేలైనదిగా ఉందని స్పష్టం చేశారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని విరమించుకొని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలకు విద్యార్థులందరూ శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని హెచ్చరించారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కలలు కంటున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఆశలను విద్యార్థి లోకం అడ్డుకుంటుందని హితవు పలికారు.

# సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రైజుల పంపిణీ

**రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి సత్యనారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం నాడు తుంగతుర్తి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల హెచ్ఎం యాకన్న ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ, బహుమతులను అందించిన తుంగతుర్తి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి సత్యనారాయణ చేతుల మీదుగా నేతాజీ జన్మదిన సందర్భంగా ఆటల పోటీలలో విద్యార్థుల ప్రైజ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర హరికిషన్,భాస్కర్, వీరన్న,శ్రీకాంత్, శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద శాతం పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఎమ్మెల్సీ ఎన్నికలకు వంద శాతం పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దారులతో ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎస్ఎస్ఆర్-2024 దరఖాస్తుల పరిష్కారం, ఇతర రెవిన్యూ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు 24 వేల మంది పట్టభద్రులు నమోదు చేసుకున్నట్లు, నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్-2024 కు సంబంధించి 4 వేల దరఖాస్తులు పెండింగ్ ఉన్నట్లు, వెంటనే దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. ధరణి, పెండింగ్ స్లాట్ లు, కోర్ట్ కేసులు, బల్క్ సమస్యలు, మీ సేవ దరఖాస్తులపై దృష్టి పెట్టి, పరిష్కార చర్యలు వేగవంతం చేయాలన్నారు.

# నిండు మనస్సుతో "అక్షరాల తోవ"కు ఆర్థిక చేయూత

**సాహితీ కథల పుస్తక ముద్రణకు వైవి ఆర్థిక సహాయం**

**తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ"వ**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ" ఆరవ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథలు, వారం వారం నిర్వహించిన కవితల పోటీలలో ఉత్తమంగా ఎంపికైన కథలు, కవితల పుస్తక ముద్రణకు ప్రముఖ సేవా తత్పరులు, ఉపాధ్యాయులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆర్థిక సాయం అందించారు. అడగగానే సహృదయంతో స్పందించి 15 వేల రూపాయలను చెక్కును మంగళవారం సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ లకు అందించారు. ఈ సందర్భంగా "అక్షరాల తోవ" బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వైవి దాతృత్వాన్ని అనేకసార్లు విన్నామని, నేడు మాకు చేసిన సహాయంతో స్వయంగా చూశామన్నారు. వారికి సాహిత్యం మీద ఉన్న అభిలాష, ప్రోత్సాహాన్ని తమ సంస్థ ఎన్నటికీ మర్చిపోదన్నారు. వారికి తమ సంస్థతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వై.వి మాట్లాడుతూ... తాను కథలు, కవితలు రాయలేనని, రాసేవాళ్లంటే ఎనలేని ఇష్టమని అన్నారు. 'అక్షరాల తోవ' చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకుని వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించగలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు, సయ్యద్ షఫీ, ఉరిమళ్ళ సునంద, పునాటి వెంకటేశ్వర్లు, హెచ్. నారాయణరావు, సోలా శ్రీనివాసరావు, ఉస్మాన్ అలీ, రమేష్, బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**పలువురు రిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్,రెంజల్,ఎడపల్లి మండలాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపులపై మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ రూప్సింగ్ తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బెల్ట్ షాపులపై కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో మంగళవారం ఎడపల్లి, రెంజల్,బోధన్ మండలాల్లోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై బోధన్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో రెండు బెల్ట్ షాపులపై అలాగే సాటాపూర్ గేటు వద్ద ఒక బెల్ట్ షాప్ పై కేసులు నమోదు చేశారు. అలాగే రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట, బోధన్ మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామాల్లో బెల్టు షాపులపై ఒక్కొక్క కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మొత్తంగా ఐదు కేసులు నమోదు చేసి ఐదుగురిని రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.ఈదాడుల్లో సుమారు 45వేల విలువ మద్యం పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ రూప్సింగ్ పేర్కొన్నారు.ఈదాడుల్లో బోధన్ ఎక్సైజ్ ఎస్సై బాలయ్య, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు,ఏడుగురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# బస్సుల కోసం రోడ్లపై బైఠాయించిన విద్యార్థులు

**పలుమార్లు ధర్నా నిర్వహించిన పట్టించుకోని అధికారులు...**

**ఆర్టీసీ అధికారులు స్పందించకపోతే కుటుంబ సభ్యులతో ఆందోళన చేపడతాం...**




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలురా మండల కేంద్రంలో విద్యార్థులు ఆర్టీసీ బస్సు కోసం మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సాలుర మండలానికి స్పెషల్ బస్సు వేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం బాగుంది, కానీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మూడుసార్లు ధర్నా చేపట్టిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి రూరల్ పోలీసులు చేరుకొని విద్యార్థులను సముదాయించి ధర్నా విరమింపచేశారు. విద్యార్థుల ధర్నాతో భారీగా ట్రాఫిక్ స్థంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇకనైనా అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ కుటుంబ సభ్యులతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపడతామని ఆర్టీసీ అధికారులకు విద్యార్థులు హెచ్చరించారు.

# మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శ



టైమ్స్ ఆఫ్ వార్త మెండోర

దూదిగాం గ్రామంలో మెండోరా మండల మైనార్టీ ప్రెసిడెంట్ అక్తర్ షరీఫ్ తల్లి సహనా బేగం అనారోగ్యంతో మరణించినారు ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించినారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు మండల ప్రెసిడెంట్లు నాగంపేట్ శేఖర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి కమలాకర్ సుకన్య గ్రామాల సర్పంచులు పసుల శ్రీనివాస్ మిస్బా గంగారెడ్డి రాజారెడ్డి మహేందర్ ఎంపీటీసీ లక్ష్మీ దేవేందర్ మండల వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్ గ్రామాల ప్రతినిధులు రాజేందర్ పోచంపాడు రాజు అశోక్ శ్రీనివాస్ గోపి గ్రామ మాజీ సర్పంచ్ నరసయ్య మైనార్టీ యువకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు..

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉద్యమ స్ఫూర్తితో యూనివర్సిటీల సమస్యలపై పోరాటం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 జయంతిని ఆర్ట్స్ కాలేజ్ ముందు నిర్వహించారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించాడని, నేడు రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించి బలోపేతం చేయాలని,యూనివర్సిటీ విద్యను మెరుగు పరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను వెంటనే రద్దు చేయాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీ.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, జయంతి, రవీందర్,రామకృష్ణ, అక్షయ్, ఆకాష్, మోహిత్, నవ్య, రేణుక, ప్రావిన, వివేకా వర్దిని, అనూష, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జయంతే తప్ప వర్ధంతి లేని అమరుడు నేతాజీ

**యువత నేతాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వర్ధంతి లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని జనని యూత్ సభ్యులు కీర్తించారు. బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సోసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి, పరాక్రమ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కణకణ మండే నిప్పుకణం భారతజాతి వేకువ కిరణం స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సూర్యుడు నేతాజీ అని జనని యూత్ సొసైటీ సభ్యులు కొనియాడారు. సుభాష్ చంద్రబోస్ కు జయంతే కాని వర్ధంతి లేని అమరుడని, ఆజాద్ హింద్ పౌజ్ సంస్థను స్థాపించి తెల్లవారి గుండెల్లో నిద్రించిన వీరుడని కొనియాడారు. అణువణువునా దేశభక్తిని నింపుకున్న శూరుడని అన్నారు. జైహింద్ అంటూ నినదించిన ధీరుడని, స్వాతంత్ర్య సాధనే తన జీవిత ధ్యేయంగా తపించిన భరత మాత ముద్దు బిడ్డ, ఆజాద్ హింద్ ఫౌజ్ జీవగడ్డ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానాపటేల్, ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సునీత, ఎంపిటిసి లక్ష్మీ రాజన్న, జనని యూత్ సభ్యులు పవన్, అశోక్, శివ, బాలు, గంగాకిషన్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎల్బీ స్టేడియంలో నిర్వహించే నా పోలింగ్ బూత్

**నా బాధ్యత కార్యక్రమంలో ప్రతి బూత్ లెవెల్ ఏజెండ్ పాల్గొనాలి**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఈనెల 25న నిర్వహించే నా పోలింగ్... నా బాధ్యత కార్యక్రమంలో జిల్లా బూత్ లెవెల్ ఏజెంట్ లు అందరూ పాల్గొనాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ నెల 25వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ దీపికా దాస్ మున్షి ఆలోచన మేరకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న నా పోలింగ్ బూత్.నా బాధ్యత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే హాజరవుతున్నారన్నారు. కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ 25న హైదరాబాద్లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే నా పోలింగ్ నా బాధ్యత కార్యక్రమంలో విధిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమం 25న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలియజేశారు. అదే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ బాధ్యతగా బూత్ ఏజెంట్లను ఎల్బి స్టేడియంకు పంపాలని, అదే విధంగా నా పోలింగ్ నా బాధ్యత కార్యక్రమానికి బూత్ ఏజెంట్ల కొరకు పాసులు సిద్ధం చేస్తున్న సందర్భంగా వివరాలను కాంగ్రెస్ భవన్ కు పంపాలన్నారు.

# నేటి నుంచి ఖేలో ఇండియా బాలికల ఫుట్బాల్ లీగ్ టోర్నమెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




ఈనెల 24 నుంచి 28 వరకు ఖేలో ఇండియా అండర్ 13 బాలికల ఫుట్బాల్ లీగ్ టోర్నమెంట్ జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఫుట్బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఏం. ఏ. జావిద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ క్లబ్స్, అకాడమీల 6 జట్లు, హైదరాబాద్ ఉమెన్స్ ఫుట్బాల్ క్లబ్, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్, గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్, దెక్కన్ డైనమస్, ట్విన్ సిటీస్, కేర్ ఫుట్బాల్ అకాడమీ ఈ టోర్నీలో పాల్గొంటాయాని ఆయన తెలిపారు. ఈ జట్లకు ప్రతిరోజు లీగ్ మ్యాచ్లు నిర్వహించనున్నమన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ లోక్ సభ సభ్యుడు ధర్మపురి అరవింద్, విశిష్ట అతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి జిపి ఫాల్గుణ, రాష్ట్ర బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షుడు మీర్ ఫరూఖ్ అలీ, డాక్టర్ కవిత రెడ్డి, కేర్ ఫుట్బాల్ అకాడమీ చైర్మన్ నరాల సుధాకర్ పాల్గొననున్నారన్నారు.

TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-01-2024



# ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులతో నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిశు మరణాలు తగ్గించడానికి చట్టాలు పటిష్టంగా అమలుచేయాలన్నారు. జిల్లాలో నమోదైన గర్భిణులలో ఏప్రిల్, 2023 నుండి ఇప్పటి వరకు ఒక అమ్మాయి ఉన్న గర్భిణులు 519 మంది, ఇద్దరు అమ్మాయిలు ఉన్న గర్భిణులు 123 మందికి అబార్షన్ లు అయినట్లు, ఇట్టి అబార్షన్ లపై సీరియస్ గా విచారణ చేసి, కారణాలు కనుక్కోవాలని, కావాలని, ఆడ పిల్ల అని తెలుసుకొని అబార్షన్ చేయిస్తే, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 1000 మంది అబ్బాయిలకు 1050 మంది అమ్మాయిలు రేషియోగా వుండాల్సి వుండగా, జిల్లాలో 905 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారన్నారు. దత్తత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 2546 మంది వివాహం అయి, 5 సంవత్సరాలు దాటి, పిల్లలు లేనివారు ఉన్నట్లు, ఇట్టివారికి దత్తతపై కౌన్సిలింగ్ ఇచ్చి చైతన్యం తేవాలన్నారు. దత్తతకు దరఖాస్తు చేసుకున్న తర్వాత పిల్లలు కలిగితే, దత్తత రద్దు చెడుకోవచని తెలియజేయాలన్నారు. కారా (సెంట్రల్ అడప్షన్ రెగ్యులేషన్ అథారిటీ) ఆమోదం లేకుండా చట్టపరంగా దత్తత చెల్లదన్నారు. బంధువుల పిల్లల దత్తతలో కూడా కారా ద్వారా జరగాలని ఆయన తెలిపారు. ప్రతి సూపర్వైజర్ తమ పరిధిలో కనీసం 5 గురిని దత్తతకు సిద్ధం చేయాలన్నారు. సామ్, మామ్ పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం, చికిత్సను అందించి ఆరోగ్యవంతులను చేయాలన్నారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణులు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ ఆహారం, కేంద్రానికి వచ్చి తినేలాగా ప్రోత్సహించాలన్నారు. అనీమియా కేసులు గుర్తించిన చోట సరైన పర్యవేక్షణ చేసి, మందులు వేసుకునేలా చూడాలన్నారు. అనీమియా విముక్తి భారత్ క్రింద జిల్లాలోని 22837 మంది 8వ తరగతి నుండి ఇంటర్ అమ్మాయిలకు ఆర్బీఎస్కె బృందం ద్వారా పరీక్షలు నిర్వహించి, తదనుగుణంగా చికిత్స అందించనున్నట్లు ఆయన అన్నారు. ఆరోగ్యలక్ష్మి, ఎస్ఎన్సి క్రింద నమోదులు జరిగేలా చూడాలన్నారు. గర్భిణుల ఏఎన్సి నమోదులు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సంతకాల సేకరణ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా ఉత్తమ హెూంగార్డ్ అవార్డు అందుకున్న పి. రాజేష్ పటేల్




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన హెూంగార్డ్ పి. రాజేష్ పటేల్ మంగళవారం కామారెడ్డి ఎస్.పి సింధు శర్మ చేతుల మీదుగా ఉత్తమ హెూంగార్డు అవార్డు అందు కున్నారు.కామారెడ్డి జిల్లా స్థాయిలో సెల్ఫోన్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగాను ఈ అవార్డును ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.కామారెడ్డి జిల్లా స్థాయిలో నేటి వరకు 230 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించినట్లు వారు తెలి పారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి సెల్ ఫోన్లు రికవరీ చేసినందుకు ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడంతో పనిలో నైపుణ్యం పెంచు కోవాల్సిన ఆవశ్యకత పెరిగిందని అన్నారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కౌలాస్ కోటలో బుల్లెట్ పై వెళ్లి .. పనులను పరిశీలించిన జుక్కల్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద



జుక్కల్ మండలంలోని కౌలాస్ కోటలో మొదటిసారిగా జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేయాలని జుక్కల్ శాసనసభ్యులు తోటా లక్ష్మి కాంతారావు సంకల్పం రావడం, దానితో కోటని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో, రాష్ట్ర పర్యాటక మంత్రిని రప్పించడం, తదనంతరం మండల అధికారిని ఆదేశించి, కోటకు వెళ్లే రహదారి ఏర్పాటు చేయడం, ఆ పనులను పరిశీలించడానికి, స్వతహాగా బుల్లెట్ పై వెళ్లి రోడ్డు పనులు,త్రివర్ణ పతాకం ఎగరవే యడానికి దిమ్మ పనులను పరిశీలించారు. కౌలాస్ వాగు పై తాత్కాలిక వంతెనని నిర్మించారు. మొదటిసారిగా కౌలాస్ కోట పై త్రివర్ణ పతాకం ఎగురుతుందని గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. వీరు వెంబడి అనిత సింగ్, బలరాం, వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని సన్మానించిన జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ శాఖలకు సలహాదారుడిగా షబ్బీర్ అలీ నియామకమైన సందర్భంగా నిజామాబాద్ పట్టణ నాయకులు ఆయనను ఘనంగా సన్మా నించారు. ఇందులో భాగంగా తహర్ బిన్ హందాన్,జాఫర్ హుస్సేన్, షేక్ అప్సర్,షేక్ ఖాజామయుద్దీన్, షేక్ ఇమామ్, రసూల్ ఖాన్, సద్దాం ఖాన్,సల్మాన్ ఖాన్,తదితరులు షబ్బీర్ అలీనీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## అడ్మిషన్ల కొరకై అవగాహన ర్యాలీ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బిచ్కుందలో



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

బిచ్కుంద మండల కేంద్రంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బిచ్కుంద ఆధ్వర్యంలో 24- 25 సంవత్సరానికి గాను ఐదో తరగతి మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అడ్మిషన్లు ఈనెల 18 నుండి ప్రారంభమైనయని, ఫిబ్రవరి ఆరో తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అసదుల్లా తెలిపారు. ఎంపీసీ గ్రూపులో 40 మంది, బైపీసీలో 40 మంది విద్యార్థులు సంఖ్య కలదని, ఇందులో 75% మైనారిటీలకు, 25% నాన్ మైనార్టీలకి కేటాయించడం జరిగిందని,ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. అలాగే 6, 7, 8 తరగతుల్లో మిగిలిపోయిన విద్యార్థులని కూడా భర్తీ చేయడం జరుగుతుందనిఅన్నారు. ఎవరికైనా అనుమానాలు
ఉన్న చో9441027902ఈ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ చౌరస్తాలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. వారికి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన అని. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు. అదే స్ఫూర్తితో భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో నిర్విరామంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షులు ఆర్. విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రాఘవ, నాయకులు నవీన్, శ్రావణ్, రంజిత్, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## కోట గల్లి దుర్గామాత ఆలయంలో అన్న ప్రసాదం మహోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని కోట గల్లీలో గల కోట దుర్గమ్మ ఆలయంలో మంగళవారం మహా ప్రసాద మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు, వస్త్రాదరణ, మంగళహారతి, మంత్రపుష్పం, లాంటి ఆధ్యాత్మిక క్రతువులు నిర్వహించారు. పట్టణానికి చెందిన యు. కాశీనాథ్ సిల్వర్ మార్చంట్ యజమాని ఉప్పరి కాశీనాథ్ , లక్ష్మి దంపతులతో పాటు కూతురు, అల్లుడు మహేశ్వరి, శివకుమార్, శ్రీ హర్షిత వారి ఆర్థిక సౌజన్యంతో మహా అన్న ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ప్రతి మంగళవారం అన్న ప్రసాద మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, మాతాస్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలు మంజూరు చేయండి

**శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు పూర్వ విద్యార్థులు వినతి పత్రం**

**సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు**



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

ఎన్నో ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, మారిన చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను, డిగ్రీ కళాశాలను, ఏర్పాటు చేయలేకపోయారని. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మండలాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చంద్రుగొండ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని. అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆది నారాయణ కు నాలుగు మండలాలకు చెందిన పూర్వ విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు జారే ఆదినారాయణ, కు చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు,వియం బంజారా, మండలాలకు చెందిన 2000 - 2006 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల అందుబాటులో లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు.అలాగే మండల కేంద్రంలో సరైన గ్రంథాలయం లేకపోవడంతో గ్రూప్ వన్ గ్రూప్ టు అలాగే పలు రకాల ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని కూడా మంజూరు చేయాలన్నారు. అలాగే మండల కేంద్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణంతో పాటు క్రీడా పని ముట్లను కూడా ప్రభుత్వమే మంజూరు చేయాలని శాసనసభ్యులను కోరారు.సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు విద్యార్థుల విషయంలో నాకు ఒక కమిట్మెంట్ ఉందని. దానిని దృష్టిలో పెట్టుకుని తప్పకుండా మీరు కోరిన విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే మంజూ రయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొగ్గుల శివ నాగిరెడ్డి,సిహెచ్ వీరబాబు,ఆసిఫ్,నరేందర్,రవిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అన్వర్ ఏకగ్రీవ ఎన్నిక

**ఆర్టీసీ ఉచిత ప్రయాణం పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి**

**ఆటో డ్రైవర్లకు ప్రతినెల 10,000 ఆర్థిక సాయం చేయాలి**



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

జూలూరుపాడు ఆటో యూనియన్ అడ్డ ప్రెసిడెంట్ గా ఎస్.కే అన్వర్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలో జూలూరుపాడు ఆటో యూనియన్ నాయకులు ప్రత్యేక సమావేశం అయ్యి నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులంతా సీనియర్ ఆటో డ్రైవర్ ఎస్.కె అన్వర్ హుస్సేన్ ను యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్ రామారావు, ఉపాధ్యక్షుడిగా కె నరసింహారావు, క్యాషియర్ గా కే జగన్నాథం, సహాయక కార్యదర్శులుగా ఎస్కే ఆషీఫ్, పోశం హనుమంతరావు, ఆర్గనైజర్లుగా ఎస్ కే బాబా షరీఫుద్దీన్, కే రాజు, యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఇనుముల పిచ్చయ్య, కే అప్పయ్య చౌదరి, సలహాదారులుగా ఎన్ భాస్కర్, ఎండి అనీఫ్, బి జగదీష్, ఎన్ రామకోటి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు అన్వర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆటోలలో ప్రయాణికులు ఎక్కక పోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారిందన్నారు. దానికి తోడు నెల నెల చెల్లించాల్సిన కిస్తీ డబ్బులు సైతం కట్టే పరిస్థితి లేకపోవడంతో ఆటో ఫైనాన్స్ కంపెనీ వారు తీవ్ర ఒత్తిళ్లు తెస్తున్నారని. దీంతో బ్రతుకే భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఉచిత ప్రయాణాన్ని షరతులతో కూడిన నిబంధనలను అమలు చేయాలని. అలాగే నిరుపేదలైన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వమే ప్రతినెల రూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు, ఇండ్లులేని వారికి ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ఆటో డ్రైవర్లకు ఆటోలు కొనుగోలు చేసేలా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో ఓనర్లు, డ్రైవర్లు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ను కలిసిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహమ్మద్ షబ్బీర్ అలీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు కె వీరన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అంకం క్రీష్ణారావు, సొసైటీ డైరెక్టర్ వాజిద్ అలీ, శివాయిపల్లి గ్రామ అధ్యక్షులు ఆనంద్ రావు, శ్రీనివాసరెడ్డి, రామారావు, గ్రామ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జమీల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 6



# అవినీతి రహితంగా.. అభివృద్ధి ధ్యేయంగా..

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రాంతానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేశానని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. అధికార దర్పం ఏమాత్రం కనిపించకుండా సాధారణవ్యక్తిగా ప్రజల్లో తిరుగుతూ తనని ఏం పి గా గెలిపించారని వారి రుణం ఏ విధంగా తీర్చుకోవాలో పది సంవత్సరాల్లో ఎన్నో కొత్త ప్రాజెక్టులు తెచ్చి జహీరాబాద్ పార్లమెంటు స్థానానికి వన్నెతెచ్చిన వ్యక్తి బీబీ పాటిల్ నిరూపించారు.దేశంలో ఎంతోమంది ఎంపీలు ఉన్నపటికి అంకిత భావం అవినీతి రహితంగా తన ప్రాంత అభివృద్ధి ద్యేయంగా పనిచేశారు.అందుకు నిదర్శనం పార్లమెంట్ పరిధిలో రెండు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయించి మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్,మద్నూర్ ప్రాంత విద్యార్థుల కు సెంట్రల్ సిలబస్ విద్యను అందుబాటులోకి తెచ్చారు. ఇవే కాకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను కేంద్రంలో కొట్లాడి సాధించిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.అంతేకాకుండా ప్రజా సమస్యలపై అత్యున్నతమైన పార్లమెంట్లో తనదైన శైలిలో 433 ప్రశ్నల వర్షం కురిపించి ఇటు ప్రజా సమస్యల పరిష్కారం,అటు ప్రభుత్వ పెద్దల దృష్టిని ఆకర్షించి ఎన్నో పథకాలను సాధించారు. కానీ ఎలాంటి అర్భాటం లేకుండా తానేదో చేసినన్ని గొప్పలు చెప్పకుండా ప్రజల సమస్యలు పరిష్కారం అయితే తన జీవితం ధన్యమైనట్లేనని భావించే వ్యక్తుల్లో బి బి పాటిల్ ముందుంటారని తెలిపారు.తన పార్లమెంట్ నియోజకవర్గంలో నేషనల్ రూబిన్ పథకం కింద రాయక్కల్,జుక్కల్ మండలాల్లో 362. 83 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ పథకం కింద కామారెడ్డి రైల్వే స్టేషన్ ఆధునికరణకు 39.90 కోట్లతో అలాగే జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికరణకు 24.35 కోట్లతో పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా జహీరాబాద్ కామారెడ్డి రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించినట్లు తెలిపారు.ఆదర్శ గ్రామ యోజన పథకం కింద కౌలాస్ జరా సంగం 10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.అంతేకాకుండా నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి 86 లక్షల వ్యయంతో బిచ్కుంద,కోహినూర్,జోగిపేట్,నారాయణఖేడ్,దోమకొండ,మద న్నూర్ ఆసుపత్రులకు అంబులెన్స్ కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉండాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాస్ ఫోటోఆఫీసు నెలకొల్పడం జరిగిందని అన్నారు.అలాగే మద్నూర్ పోస్ట్ ఆఫీస్ భవనం నిర్మించడం జరిగిందన్నారు.వికలాంగుల కోసం ఒక కోటి 77 లక్షలతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని అందులో 70 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు అయితే 30% ఎంపీ నిధులు అన్నారు.26 కోట్ల 79 లక్షలతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అందుకు మ్యాచింగ్ గ్రాంట్ కింద ఎంపీ

# కాంట్రాక్టరుకు కాసుల వర్షం కురిపిస్తున్న మోయతుమ్మెద ఇసుక

## రోడ్డు కాంట్రాక్టర్ నిర్వాకం...

## ఎలాంటి అనుమతులు లేకుండానే వందల టన్నుల


## ఇసుకను తోడేస్తున్న వైనం...

## భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని

## సమీప రైతుల ఆవేదన...

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు, చోద్యం చూస్తున్న అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త – సిద్దిపేట జిల్లా ప్రతినిధి.





అవినీతి రహిత పాలనను అందించడానికి, సహజ వనరులను కాపాడటానికి ప్రభుత్వాలు ఎంతగా కృషి చేస్తున్నా అక్కడక్కడ కొందరు అధికారులు, కొందరు ప్రభుత్వ కాంట్రాక్టర్లు తమ స్వార్థంతో ప్రభుత్వ నిబంధనలకు నీల్లొదిలి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తూనే ఉన్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది.కోహెడ మండల కేంద్రం నుండి వయా కూరెళ్ళ మీదుగా తంగళ్ళపల్లి క్రాస్ రోడ్డు వరకు ప్రభుత్వం బీటీ రోడ్డును మంజూరు చేసింది.ఇట్టి రోడ్డు నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభం కాగా రెవెన్యూ/మైన్స్ అండ్ జువాలజీ శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే సదరు రోడ్డు కాంట్రాక్టరు కూరెళ్ళ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి దాదాపు 200 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తోడేసి కూరెళ్ళ గ్రామ శివారుకి ఇరువైపులా రెండు చోట్ల పెద్ద ఎత్తున ఇసుక డంపులను ఉంచినట్లు సమాచారం. వాగులో నుండి పెద్ద ఎత్తున ఇసుకను తోడేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తమ వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని మోయతుమ్మెద వాగు సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా రోడ్లు, భవనాలు,కల్వర్టులు తదితర నిర్మాణాలకు ఇసుక కావలసినవారు రెవెన్యూ/ మైనింగ్ అండ్ జువాలజీ శాఖకు ఛలాన్లు చెల్లించి ఇసుక రవాణా/వినియోగానికి అనుమతులు తీసుకోవలసి ఉంటుంది.కానీ ఇక్కడ సంబంధిత శాఖ నుండి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే సదరు కాంట్రాక్టరు తన ఇష్టారాజ్యంగా ఇసుకను పెద్ద ఎత్తున తరలిస్తుండడం గమనార్హం. ప్రభు త్వానికి రుసుము చెల్లించకుండా అక్రమంగా ఇసుకను వాడుకోవడం ప్రభుత్వ ఖజానాను కొల్ల గొట్ట డమే అవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ విషయంపై మైన్స్ అండ్ జువాలజీ అధి కారుల కోరడానికి పత్రిక ప్రతినిధి ప్రయత్నించగా వారు చరవాణిలో అందుబాటులోకి రాలేదు.ఇసుక తరలింపుకు రెవెన్యూ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు...కోహెడ తహశీల్దార్ సురేఖ.వాగులో నుండి ఇసుకను తోడుకుని వాడుకునేందుకు రెవెన్యూ శాఖ నుండి కాంట్రాక్టరుకు మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. మైన్స్ అండ్ జువాలజీ శాఖ నుండి అనుమతి ఉందో లేదో తెలియదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టరుపై తగిన చర్యలు తీసుకుంటాం.!

# సంగెంతాండలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురేల్లబాద్ మండలంలోని సంగం తండాలో సేవా సంఘ్ (ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో భారత జాతీయ స్వాతంత్ర్య సమారా యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి మహోత్సవాన్ని మంగళవారం సంగం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాసునీల్ రాథోడ్ మాట్లాడుతూ ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు నేతాజీ ఈ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన సేవలను వివరిస్తూ ఆయన 1897 లో జనవరిలో 23 నాడు ఓడిశా రాష్ట్రంలోని బెంగాలీ కుటుంబం లో జన్మించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది.బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ,జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు,రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక,ఆర్థిక,దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు.బోసు మరణం వివాదాస్పదమైంది.1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడని ప్రకటించినప్పటికి,అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు అవును ఇలాగే చాలామంది అనుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరి ప్రసాద్, దివ్యశ్రీ, చంద్రకళ తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు, మద్యం వివరాలను

## ఈ ఎస్ఎంఎస్ పోర్టల్ లో మొబ్కెల్ యాప్ ద్వారా నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టం ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్ లో మొబ్కెల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ,జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర సి ఈ ఓ లు,జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో వారు మంగళ వారం న్యూ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యం కు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించవలసిన పద్ధతులు, ఎఫ్ ఎస్ టి బృందాలు,వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు ,అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు ,మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం యాప్ లో పొందు పరచనున్నట్లు వారు వెల్లడిరచారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్ ను 1 లక్ష 38 వేలమంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల్కైన అనంతరం ఈ యాప్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడిరచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు డి.సి.పి.ప్రసాద రావు, డి.అర్.డి.ఓ. పి.డి. విద్యచందన, డిసిఓ విజయకుమారి, జె.డి. పశు వేణుమనోహార్, డి.డబ్లు.ఎం.ఓ.సుమ, డి.ఎం.సివిల్ సప్లయస్.శ్రీలత, ఎల్.డి.ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ నాగేందర్ రెడ్డి, సి.పి.ఓ. శ్రీనివాస్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

# జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించిన తహసిల్దార్ యాదగిరి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు తహసిల్దార్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటు హక్కు ఓ వజ్రాయుధం.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించ గలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించింది.ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది.తదుపరి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.కబడ్డీ పోటీల్లో తహ శీల్దార్ టీమ్,ఎంపిడిఓ టీమ్ ఎంఈఓ టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి.కార్యక్రమంలో ఎంఈఓ బోయిన లింగయ్య,డిటి హరిచంద్ర ప్రసాద్,హెచ్ఎం యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కార్మెల్ ఉన్నత పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతిపత్రం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్మెల్ ఉన్నత పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడిపిస్తున్నారని ఆరోపించారు.పాఠశాల నడుస్తున్న సమయంలోనే అందులో విద్యార్థులు ఉండగా,నూతన భవనాన్ని నిర్మిస్తున్నారన్నారు.భవనం నిర్మిస్తున్న సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగడం తోపాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాల కోల్ బెల్ట్ రహదారిని అనుకొని ఉండటంతో విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,గతంలో విద్యార్థులు ప్రమాదాలు గురైన సంఘటనలు సైతం కలవని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనంలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం,జూనియర్ కళాశాల,హాస్టల్ నిర్వహిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా పాఠశాలలో అధిక పీజులు వసూలు చేస్తూ టై, బెల్ట్, టీ షర్ట్ లు, పుస్తకాలు అమ్ముతూ,విద్యను వ్యాపారం చేస్తూ,ధనార్జనే ద్యేయంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే పాఠశాలపై విచారణ చేపట్టి,కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిడి గోపాల్,బిసివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే సల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకై సమ్మెను జయప్రదం చేయండి

## ఎస్సీకేఎస్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,:-

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను కాపాడుకోవాలన్న, సింగరేణి సంస్థను కాపాడాలన్న ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మను కార్మికులంతా జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి ఓసిపి లో యూనియన్ శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన బెల్ట్ క్లినింగ్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్రం లోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై దాడి చేస్తూ, కార్మికులను కార్పొరేట్ల కట్టు బానిసలుగా, నడిచే యంత్రాలుగా మార్చే కుట్రలకు పునాదులు వేస్తున్నాడని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ పేరుతో కార్మికుల జీవితాలతో చెరగటం ఆడుతున్నారని విమర్శించారు. అదేవిధంగా 12 గంటల పని విధానంతో కార్మికుని పూర్తిగా యంత్రంలా మార్చే పనిలో నిమగ్నమయ్యాడని ఆరోపించారు. జాతీయ కనీస వేతనం రోజుకు కేవలం 178 రూపాయలు సరిపోతాయంటూ చెబుతున్న బిజెపి శ్రేణులు కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ తిండి ఖర్చే దాదాపు 100 కోట్లు దాటిందని, అలాంటిది ఒక కుటుంబం నెలకు దాదాపు నాలుగు వేల రూపాయలతో ఏలా బతుకుతారో బిజెపి మోడీ ప్రభుత్వం చెప్పాలన్నారు. అదేవిధంగా అడ్డు అదుపు లేకుండా నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ,సామాన్యులకు బతుకులను భారం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలంటే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులంతా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు. కార్మికుల హక్కుల జోలికి వస్తే పోరాటాలతో బిజెపి మోడీ ప్రభుత్వం మెడలు వంచుతామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంపత్,సమ్మయ్య,శీను,నరేష్,సన్నీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడిట్ కారణంగానే రిటైర్డ్ కార్మికులకు బకాయిలు ఆలస్యం




టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

రిటైర్డ్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జనవరి 19 చెల్లించాల్సిన బకాయిలు అడిట్ కారణంగా మూడు రోజులు ఆలస్యంగా చెల్లించడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచి కార్యదర్శి, కార్పొరేట్ చర్చల 11మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఐటీయూసి సంబంధిత అధికారాల పై ఒత్తిడి చేయడం వలన అడిట్ వెంటనే పూర్తి చేసి, నేడు రిటైర్డ్ కార్మికులందరికీ బకాయిలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రిటైర్డ్ కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. కొన్ని సంఘాలు ఇదే అదునుగా యూనియన్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, అటువంటి చేతగాని కార్మిక సంఘాల మాయమాటలు నమ్మవద్దని, వారి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని తెలిపారు.

TIMES OF VARTHA (24-01-24)fFF_times of varha main (13-2).qxd 1/24/2024 5:49 AM Page 7




## ప్రభుత్వ సలహా దారుని కలసిన తుజాల్పూర్ గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బిబిపేట మండలం లోని తుజాల్పూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యొక్క కుల సంఘాలకు నాతో అయ్యో ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్, సునీల్, పరుశారం, దాసు, రామరెడ్డి, కుమార్,యేసు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ షాపులో ఉరి వేసుకొని హత్మహత్య



టైమ్స్ అఫ్ వార్త తుప్రాన్ మెదక్

మెదక్ మండలం తుప్రాన్ పరిధిలో గల మనోహరాబాద్ మండలం కాలకల్ గ్రామంలో మొబైల్ ఫోన్ ల దుకాణం యాజమని మూరహరి మిశ్ర వయస్సు 27 తన షాపులో సోమవారం రాత్రి ఉరి వేసుకొని హత్మహత్య చేసుకున్నాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన మురహరి కుటుంబం తో కలిసి కొన్ని సంవత్సరలుగా కాలకల్ లో నివాసము వుంటున్నారు. గానుగు బస్తిలో ఫోన్ ల దుకాణం ఏర్పాటుచేసుకొని జీవిస్తున్నాడు. పక్కనే ఉన్న దుకాణం దారులు షాప్ తీయకపోవడంతో గమనించగా షాప్ లో రాత్రి ఉరి వేడుకున్నారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియవలసివుంది.

## కర సేవకులను సన్మానించిన శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

అయోధ్య రామాలయ నిర్మాణానికి బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కొంతమంది వ్యక్తులు కర సేవకులుగా వెళ్లి రావడం జరిగింది. వారి అందర్నీ అయోధ్యలో ప్రతిష్ఠితమైన రాముని విగ్రహం సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ప్రతినిధులు బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం ఆలయ ప్రాంగణంలో, బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ గ్రామంలో గల శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ స్థానిక ప్రతినిధులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో వారికి ఘనంగా సత్కరించి, అలనాటి స్మృతులు గుర్తు చేసుకుని, అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ప్రతినిధులు, పుర ప్రముఖులు, హిందూ బంధువులు, కర సేవకులు, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శన, అగస్త్య ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి చిన్న మల్లారెడ్డి పాఠశాల చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ రూపొందించిన లర్న్ సైన్స్ విత్ ఫన్ గేమ్స్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఆగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాలో పాఠశాల విద్యార్థులు మాధవి, శివ కుమార్ రూపొందించిన స్మార్ట్ టాయిలెట్ సిస్టం, ఆటోమేటిక్ క్లాత్ ప్రొటెక్షన్ ఫ్రమ్ రేన్ అనే రెండు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు, వీటికి గైడ్ టీచర్ గా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ వ్యవహరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# తక్కువ ధర టెండర్లతో నష్టాలు

### బడా కాంట్రాక్టర్లతో చిద్రమవుతున్న జీవితాలు

### లారీ టిప్పర్స్, ఓనర్స్ అసోసియేషన్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

సింగరేణిలో బొగ్గు రవాణా చేసేందుకు లారీ టిప్పర్ ల టెండర్లను బడా కాంట్రాక్టర్లు అతి తక్కువ ధరకు దాఖలు చేస్తుండడంతో సామాన్య లారీ టిప్పర్స్ యజమానులకు నష్టం వాటిల్లుతుందని, దీంతో వారి జీవితాలు చిద్రమవుతున్నాయని బెల్లంపల్లి లారీ టిప్పర్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు. మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి స్థానికులమైన తాము ఉన్నత చదువులు చదువుకొని, నిరుద్యోగ సమస్యతో, పాలక ప్రభుత్వాలపై ఆధారపడకుండా, స్వశక్తితో లారీ టిప్పర్ లతో స్వయం ఉపాధి పొందుతున్నామని, ఫైనాన్సులో లారీ టిప్పర్లను కొనుక్కొని, తమ కుటుంబాన్ని పోషించుకుంటు న్నామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఆన్లైన్ టెండర్ ప్రక్రియను తీసుకురావడంతో బడా కాంట్రాక్టర్లు, వలస పాత కాంట్రాక్టర్లు వచ్చి, తక్కువ రేటుకు టెండర్ వేయడంతో తమ బతుకుల ు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కాంట్రాక్టర్లు తక్కువ ధరలకు టెండర్లు దాఖలు చేస్తున్నారని, అటువంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్థానిక సింగిల్ లారీ టిప్పర్ యజమానులు కలిసి సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, తక్కువ ధరలకు టెండర్లు దాఖాలు చేయవద్దని బడా కాంట్రాక్టర్లను, లారీల ఓనర్లను కోరడం జరిగిందన్నారు. గత టెండర్ లోనే తక్కువ ధరకు టెండర్ దాఖలు చేయగా, ప్రస్తుతం దానికన్నా తక్కువ ధరకు హరిబాబు అనే కాంట్రాక్టర్ టెండర్ దాఖలు చేయడం జరిగిందని, గత టెండర్ లోనే తక్కువ రేటుకు టెండర్ వేయడంతో లారీ టిప్పర్ ల ఫైనాన్స్ కట్టలేక, డ్రైవర్లకు, క్లీనర్లకు వేతనాలు చెల్లించలేక, లారీలను మరమ్మతులు చేయించుకోలేక, కుటుంబానికి పోషించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. అంతకన్నా తక్కువ ధరకు టెండర్ దాఖలు చేయడంలో ఈ టెండర్లలో లారీ టిప్పర్ లు నడపలేని పరిస్థితిలో తాము ఉన్నామని తెలిపారు. ఇటువంటి ఆర్థిక ఇబ్బందులను భరించలేక చాలామంది లారీ టిప్పర్ యజమానులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కాంట్రాక్టర్లు మాత్రం తమపై కనీసం జాలి, దయ చూపకుండా, నిర్లక్ష్యంగా కేవలం సింగిల్ లారీల యజమానులను రోడ్డుపాలు చేయడమే ధ్యేయంగా తక్కువ ధర కి టెండర్లు వేయడం జరుగుతుందని ఆరోపించారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు కలగజేసుకొని, తమకు సహకారం అందిస్తూ, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బంక రాజేంద్రప్రసాద్, జె అశోక్, ఎం శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ, ఎన్ రాజేష్, తోట ప్రవీణ్, ఎం సాయి, ఎస్ క్రాంతి, ఇర్ఫాన్, హిమాం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సలహాదారు వేం నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాకిరాల హరిప్రసాద్


టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని మంగళవారం హైదరాబాదులో పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేం నరేందర్ రెడ్డికి ఉన్నత స్థాయి సలహాదారు పదవి రావడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి కమిటీ ఆహ్వానం మేరకు నేడు హైదరాబాద్‌కు

### జిల్లా కలెక్టర్ గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ధరణి పోర్టల్ పునర్నిర్మాణంలో భాగంగా రోడ్ మ్యాప్ రూపొందించేందుకు ధరణి కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం హైదరాబాద్ లో సమావేశానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హాజరుకానున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు, జిల్లా కలెక్టర్ల అనుభవాలను తెలుసుకోవాలనే కమిటీ నిర్ణయం మేరకు కొందరు జిల్లా కలెక్టర్లను కమిటీ సమావేశానికి ఆహ్వానించింది. అట్టి ఆహ్వానం మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొని, ధరణి పోర్టల్ అమలుపై తమ క్షేత్ర స్థాయి అనుభవాలు కమిటీతో పంచుకోనున్నారు.

## అన్నదాతల అవసరాలు తీరుస్తాం..

### రైతన్నలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

లిమహబూబాబాద్ వ్యవసాయమార్కెట్ లో మిర్చికొనుగోలుకేంద్రాన్ని ప్రారంబించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని లిప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్అన్నారు. లిమహబూబాబాద్ వ్యవసాయమార్కెట్ లో మిర్చికొనుగోలుకేంద్రాన్ని ప్రారంబించిన అనంతరం డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. లిప్రస్తుతం ఉన్న మార్కెట్ సరిపోవడం లేదని.., 20ఎకరాల స్థలాన్ని కేటాయించి విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ..విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకవెల్లానని, లిప్రభుత్వంతో చర్చించి మార్కెట్ అభివృద్ధికి, విస్తరణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకేంద్రంలో ఉన్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, లిఐదురూపాయల బోజనపథకాన్ని మహబూబాబాద్ మార్కెట్ లో అందుబాటులోకి తెస్తామన్నారు.

## షబ్బీర్ ఆలీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ ఎండి కాంతి వెస్లీ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ కాంతి వెస్లీ మర్యాద పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మైనారిటీ కార్పొరేషన్ స్థితిగతులు భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని అన్నారు.

## వేసవిలో త్రాగునీటి కొరత రాకూడదు...

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రానున్న వేసవిలో త్రాగునీటి కొడతా రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో త్రాగునీటి పథకాల వేసవి ప్రణాళికపై అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్ లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా పై పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందించాలన్నారు.జిల్లా అధికారులు కూడా గ్రామీణ ప్రాంతంలో పంచాయతీ అధికారులు మున్సిపాలిటీ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్లు త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేసుకోవాలన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నీటి కొరత రాకుండా ఈదుల పూస పల్లి రహదారిలో ఉన్న చెరువును ముందస్తుగా నీటితో నింపాలన్నారు. త్రాగునీటి పథకాల కొరకు నిర్మిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు జిల్లాలోని 1491 ఓహెచ్ఎస్ఆర్ ల క్రింద 1,73 లక్షల నీటి సరఫరా టాప్ కనెక్షన్లు ఉన్నాయన్నారు.జిల్లాలోని 1700 హ్యాబి టేషన్ల కు గాను 1139 హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీసీఈఓ రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈవో నర్మద, పంచాయతీ అధికారి హరి ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజు మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-01-2024


## ప్రజల అవసరాల మేరకు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాల మేరకు సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు మంగళవారం ఉదయం తొర్రూరు మున్సిపాలిటీ లో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయనైనది. సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ పరిధి అభివృద్ధి పనులను ముందస్తు ప్రణాళిక బద్ధంగా అవసరాల మేరకు సమిష్టిగా పనులను పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ అభివృద్ధి ఫలాలతోపాటు అవసరాలను బట్టి పనులను చేపట్టాలని, వచ్చే వేసవికాలం సీజన్లో త్రాగునీటి కొరత లేకుండా నూతన పైప్ లైన్ ల ఏర్పాటు చెయ్యాలని, కుక్కల బెడద లేకుండా పట్టి వాటిని ఏసీబీ సెంటర్ కు తరలించి దూర ప్రాంతాల్లో వదిలివేయాలని, అంగడి ప్రహరీ గోడ కోటి రూపాయలతో కట్టినప్పటికీ నిరుపయోగంగా ఉందని దృష్టికి వచ్చిందని దానిపై సమీక్ష నిర్వహిస్తామని, పారిశుద్ధం సరిగ్గా జరగడం లేదని వీధి దీపాలు కరెంటు స్తంభాలు నూతన లైన్ల ఏర్పాటు కొరకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 550 పోల్స్ అవసరమున్నదని దృష్టికి వచ్చిందని, రోడ్డు వైన్డింగ్ లాంటి ప్రతి అంశంపై క్షుణ్ణంగా ముందస్తు సమీక్షలు నిర్వహించాకే పనులు ప్రారంభించాలని లేఅవుట్లలో గ్రీన్ ల్యాండ్ ను వినియోగించుకోవాలని రాబోవు కాలంలో తొర్రూర్ రూపురేఖలు మారే విధంగా సిడిఎఫ్ ఫండ్స్ వర్తించే విధంగా కృషి చేస్తానని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, కరెంటు సమస్యలపై, కుక్కల నివారణ చర్యలపై, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ,పెండింగ్ పనులపై చర్చిస్తూ పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజల మీద భారం పడే ఏ ఒక్క పని కూడా చేయొద్దు అని అధికారులకు సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వైండింగ్ కు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని, పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పనుల్లో అలసత్వం వహించరాదని కరెంట్ ఫోల్స్ అవసరం మేరకు నిర్దేశిస్తామని ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను అన్నింటిని ప్రజలోకి తీసుకువెళ్లాలని తీర్మానంలో ప్రవేశపెట్టిన పనులన్నింటినీ వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం లోని సిద్దాపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న సిద్దాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం పరిశీలించిన మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి .ఇప్పటి వరకు జరిగిన పనులను పరిశీలించిన పోచారం , మిగతా పనులను కూడా అనుకున్న షెడ్యూల్ ప్రకారం వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు, సాగునీటి శాఖ అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, సాగునీటి, అటవీ, రెవిన్యూ శాఖల అధికారులు, రైతులు పోచారం వెంట ఉన్నారు.

## శబ్బీర్ ఆలీకి సలహాదారు పదవిని రావడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తల హర్షం

- మాజీ మంత్రికి అభినందనల వెల్లువ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బీసీ, ఎస్సీ ఎస్టీ , మైనార్టీ శాఖల ముఖ్య సలహాదారుగా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్ అలీని మాందాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. హైదరాబాదులోని మాజీమంత్రి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. షబ్బీర్ అలీ కి ముఖ్య సలహాదారు పదవి రావడంతో కామారెడ్డి ప్రాంతం అభివృద్ధి పథంలో పయనించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భూమా గౌడ్, అంకన్నగారి శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు నెగ్గిన భువనగిరి మున్సిపల్ అవిశ్వాస తీర్మాణం

**అవిశ్వాసానికి మద్దతుగా 31 మంది కౌన్సిలర్ల మద్దతు**

**బిఆర్ఎస్ మెజార్టీ కౌన్సిలర్ల మద్దతుతో కదిలిన చైర్మన్, వైస్ చైర్మన్ పీఠం**

**అవిశ్వాస తీర్మానానికి ఐక్యమత్యంగా మద్దతు పలికిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి స్వతంత్ర కౌన్సిలర్లు చైర్మన్ ఎంపిక వరకు కలిసి ఉండే రా?**

**చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కైవసానికి సంఖ్యాబలం లేని కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేకు పరీక్షగా మారనున్నదా?**

**పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయితే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రశ్నార్థకమే?**





చైర్మన్ పదవి కోల్పోయిన ఎండబోయిన ఆంజనేయులు



వైస్ చైర్మన్ పదవి కోల్పోయిన కిష్టయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చారిత్రాత్మక భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక గత కొన్ని దశాబ్దాలుగా పరిశీలించినట్లయితే విభేదాలతో కౌన్సిలర్ల మధ్య సఖ్యత లేకపోవడంతో అవిశ్వాసులతో కొట్టిమిట్టాడింది. గత నాలుగు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీల లో కొన్ని గ్రామపంచాయతీలను విలీనమయ్యాయి. అనంతరం భువనగిరి మున్సిపాలిటీలోని కలిగి ఉన్న బార్డులకు అదనంగా మరో రెండు వార్డులు చేరడంతో మొత్తం వార్డుల సంఖ్య 35కు చేరింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు ఎంపిక కావడంతో భువనగిరి మున్సిపాలిలో విలీనమైన రాయగిరి వార్డుల నుండి ఎన్నికైన ఎన్నబోయిన ఆంజనేయులు, సిపిఎం పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ గా ఎన్నికైన చింతల కృష్ణయ్య లకు టిఆర్ఎస్ పార్టీ మాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి భువనగిరి కౌన్సిలర్లను పరిగణలో తీసుకోకుండా వారికి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కట్టబెట్టారు. కాగా 1965 మున్సిపల్ చట్టం ప్రకారము మూడు సంవత్సరాల తర్వాతనే అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని నిబంధనను 4 సంవత్సరాలుగా అప్పటి ప్రభుత్వం అమెండ్మెంట్ చేయడంతో స్థానిక కౌన్సిలర్లు అతనిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టలేకపోయారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ చట్టాన్ని సవరణ చేస్తూ 2019లో నూతన మున్సిపల్ చట్టం ప్రవేశ పెట్టడం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు మూడు సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాల కాల పరిమితి పెంచడం రాష్ట్ర గవర్నర్ ఆ బిల్లుకు తెలపకుండా తన వద్దని ఉంచుకోవడంతో పూర్ణకాలం సంవత్సరం గడిచిపోయింది. అయినప్పటికీ వీరిరువురు స్థానిక కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లను పట్టించుకోకపోవడం వారితో ఏనాడు సఖ్యతగా వ్యవహారించకపోవడంతో రాజకీయాలకతీతంగా భువనగిరి పట్టణ ఆత్మగౌరవ నినాదంతో అప్పటి జిల్లా కలెక్టర్ కు 19 మంది కౌన్సిలర్లు అవిశ్వాస నోటీస్ అందజేసిన విషయం తెలిసిందే. కాలక్రమమైన సంవత్సరం దాటడం, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లో పెండింగ్లో ఉన్న అవిశ్వాస తీర్మానం కేసులన్నిటిని కొట్టివేయడం తో మున్సిపాలిటీలలో చైర్మన్ వైస్ చైర్మన్ లకు అవిశ్వాస గండం పొంచి ఉన్న విషయం తెలిసిందే. మేరకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నుకోబడిన 36 మంది కౌన్సిలర్లు 31 మంది కౌన్సిలర్లు రాజకీయాలకు ఆతీతంగా జిల్లా కలెక్టర్ పమేలా సతపతికి, అలానే ప్రస్తుత కలెక్టర్ హనుమంతు కే జండగే కు ఫార్మేట్లో అవిశ్వాసం ప్రకటిస్తూ నోటీస్ అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం జరిగిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటు వేయటానికి టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గత రెండు రోజులుగా క్యాంపులో ఉండి నేరుగా మంగళవారం ఉదయం మున్సిపల్ సమావేశ మందిరానికి చేరుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి 9 మంది కౌన్సిలర్లు విడివిడిగా చేరుకోగా బిజెపి పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉదయం 11 గంటలకు ఐదు నిమిషాల సమయం ఉండగా సమావేశానికి చేరుకుని అవిశ్వాస నోటీస్ కు మద్దతు పలికారు వారందరూ అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు చేతులెత్తి మద్దతు పలకడంతో చైర్మన్ ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలు వారి పదవులకు మంగళం పాడినట్లు అయింది. తుదకు తమ పదవులను కాపాడుకునేందుకు రాష్ట్ర హైకోర్టుకు ఇటీవల ఆశ్రయించగా అక్కడ కూడా వీరికి స్టే ఇవ్వడానికి నిరాకరించడంతో ఈ నెల 21న వీరు ఇరువురు తమ పదవులను రాజీనామా చేసిన విషయం పాఠకులకు తెలిసింది. అయినప్పటికీ మీ రిరువురితోపాటు బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ ఆంబోతుల కిరణ్ కుమార్, తో పాటు కౌన్సిలర్ స్వాతి మహేష్ గైర్ హాజరు కావడం విశేషం.మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి రెండవసారి భువనగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తమ వ్యాపార స్వార్థ ప్రయోజనాల కోసం 56వేల మెజార్టీ కలిగిన భువనగిరి పట్టణ వార్డులలో ఎన్నికైన కౌన్సిలర్లను కాదని రాయగిరి గ్రామపంచాయతీ భువనగిరి మున్సిపాలిటీలో విలీనమైన అనంతరం జరిగిన ఎన్నికల్లో గెలిచిన వీరిని భువనగిరి ప్రథమ పౌరుడు, ద్వితీయ పౌరులుగా ఎంపిక చేయడం పట్ల నాటి నుండి వీరు వారి పదవులను కోల్పోయేంతవరకు జీర్ణించుకోలేక పోయారన్న విషయం విషయం తెలిసిందే. ఒకవేళ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలంటే సంఖ్యా బలం కోసం కృషి చేయాల్సిందేనని పలువురు భావిస్తున్నారు. తెగాక ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చినట్లయితే చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రశ్నార్థకంగా మారనున్నదని పలువురు భావిస్తున్నారు.

## తమ్మినేనిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. తమ్మినేని ఇటీవల అనారోగ్యానికి గురయ్యి ఏఐజీ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే కాగా ఎంపీ రవిచంద్ర మంగళవారం రాత్రి ఏఐజీ ఆస్పత్రికి వెళ్ళి తమ్మినేని ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, అలాగే వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.

## సంకినేని రామారావు కమలమ్మ జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంటు లో



**గెలుపొందిన టీములకు ట్రోఫీలు అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కీర్తిశేషులు సంకినేని రామారావు కమలమ్మ జ్ఞాపకార్థంగా తుంగతుర్తి మినీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు గెలుపొందిన టీం లకు స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు మంగళవారం నాడు మినీ స్టేడియంలో ఫస్ట్ ప్రైజ్ మద్దిరాల మండలానికి చెందిన టీం, సెకండ్ ప్రైస్ తుంగతుర్తి అంబేద్కర్ యూత్ క్లబ్ టీం లకు గెలుపొందిన వీరికి ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తుంగతుర్తి మండల బిజెపి అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ సర్పంచ్ అంబటి రమేష్, ఉప్పుల లింగయ్య, ఉపసర్పంచ్ భయ్య లింగయ్య, యాదగిరి, కత్తుల నరేష్, నారాయణదాసు నాగరాజు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూబిఐ ఖాతాదారులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ)లో ఖాతా కలిగి ఉండి, ప్రమాదవశాత్తు ఎవరైనా కార్మికుడు మరణిస్తే కార్మికుడికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి, 11 మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు తెలిపిన వివరాల ప్రకారం, కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించడంతోపాటు ప్రతిఏటా కార్మికుడు 306 రూపాయలు చెల్లిస్తే అదనంగా మరో 30 లక్షలు బీమా చెల్లించుటకు సైతం ఒప్పందం కుదిరిందని తెలిపారన్నారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) తో సైతం ఏఐటీయూసి నాయకులు సంప్రదింపులు జరుగుతున్నారని, త్వరలో ఆ వివరాలు సైతం వెల్లడిస్తామని తెలిపారు.

## పదోన్నతి పత్రాలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి సంస్థ ఏరియాలోని కాసిపేట 2 గనిలో 13 మంది ఉద్యోగులకు వివిధ కేటగిరీలో పదోన్నతి పత్రాలను గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గనిలో పని చేస్తున్న 7గురికి అండర్ గ్రౌండ్ హాలెజ్ ఆపరేటర్లుగా, 4గురికి అండర్ గ్రౌండ్ ట్రామర్లుగా, ఒక్కరికి సర్ఫేస్ హాలేజ్ ఆపరేటర్గా, ఒక్కరికి సపోర్ట్ మెన్ గా పదోన్నతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెంచే విధంగా నైపుణ్యంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని ఫిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని రక్షణ అధికారి ఈ సంతోష్ రావు, గని ఫిట్ ఇంజనీర్ బోధిరెడ్డి రఘు, గని సంక్షేమ అధికారి భార్గవ్, గని సూపర్వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-01-2024


## పోలింగ్ స్టేషన్ల పరిధిలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పరిధిలో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ బి ఎల్ ఓ లను ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులు ఎన్నికల ఫిగం అధికారులతో జాతీయ ఓటర్ల దినోత్సవం పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బి ఎల్ వో లు పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ఓటర్లు తప్పనిసరిగా పాల్గొని ఓటు హక్కు విశిష్టతను తెలియజేయాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృత ప్రచారం చేస్తూ యువతను పాల్గొనేలా చేయాలన్నారు ఈ సమావేశంలో ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని, ముందుకు సాగాలని ప్రముఖ న్యాయవాది ముల్కల కన్నయ్య, మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహాల్వన్ లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా యువతను చైతన్యపరిచి, ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ అని కొనియాడారు. విమాన ప్రమాదంలో కాలిన గాయాలతో బాధపడుతూ తైవాన్‌లోని ఆసుపత్రిలో 1945 ఆగస్టు 18న వీరమరణం పొందినట్లు జపాన్ రేడియో అధికారికంగా ప్రకటించినప్పటికీ, అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడని ప్రజల అభిప్రాయాలు వున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్ర్యానికి పోరుబాటలోనే ఉద్యమం సాగించాలని ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి కలీం,రాణి పిహాల్వన్, పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ, డి ప్రభాకర్, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు అత్యంత ప్రసిద్ధ విప్లవకారుడు సుభాష్ చంద్రబోస్



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

స్ఫూర్తిగా నిలిచిన నేతాజి మాటలు నీ రక్తాన్ని ఇస్తే, నీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను స్వాతంత్ర్యం ఇచ్చేది కాదు, దానిని గెలుచుకోవాలి తుంగతుర్తి మండల కేంద్రంలో జనవరి 23 వ తారీఖున సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మెయిన్ రోడ్డు పై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అతని గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని దేశానికి స్వాతంత్య గౌరవాన్ని ఇవ్వడానికే సంవత్సరాలపాటు పోరాటాలు చేశారు.భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు అత్యంత ప్రసిద్ధ విప్లవకారుడు సుభాష్ చంద్రబోస్ దేశానికి స్వాతంత్ర్యాన్ని గౌరవాన్ని ఇవ్వడానికే సంవత్సరాలపాటు పోరాటాలు చేశారు. దేశం కోసం ప్రాణాలను వదిలిన సుభాష్ చంద్రబోస్‌ను అందరూ నేతాజి సుభాష్ చంద్రబోస్ అని పిలుస్తారు. నిజానికి నేతాజి అనేది ఆయనకు బిరుదుగా వచ్చిన సందర్భంగా నేతాజి అని పిలుస్తారు.కార్యక్రమంలో ఎనగందుల సంజీవ, నరాల సురేష్, గూడూరు శ్రీనివాస్, పెండెం సందీప్, రచ్చ గణేష్, వీరబోయిన రాంబాబు, పెండెం శశిదర్ ఆనంద్ సేటు, రాజేష్ పారిపెల్లి మహేష్, ఉమేష్, మెకానిక్ అంజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం..

### నేతాజీ కన్న కలలు అందరూ కలిసి సాధించాలి : జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సుభాష్ చంద్ర భోస్ జయంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు.నేతాజీ తన జీవితం అంతా దేశం కోసం అంకితం చేశారని గుర్తుచేసుకున్నారు.నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని,జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారన్నారు.దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడని.ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న, నేతాజీ కన్నా కలలు అందరు కలిసి వాటిని సాధించాలని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.తద్వారా ప్రపంచంలో శాంతి,సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బలరాజ్ యాదవ్,గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, యాదగిరి,శివ గౌడ్,విజేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజు ముదిరాజ్,ప్రవీణ్ ముదిరాజ్, బాలకృష్ణ,జగదీశ్,వెంకటేష్ ముదిరాజ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికుని పరామర్శించిన ఏఐటీయూసి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సంస్థ ఏరియాలోని కేకే 5 గనిలో సోమవారం రెండవ షిఫ్ట్ లో 34 లెవెల్, 4 డిప్ విత్ డ్రాయింగ్ చేస్తున్న సమయంలో ఏ రిలే కి చెందిన సపోర్ట్ మెన్ కార్మికుడు యాసిన్ ప్రమాదానికి గురై, రామకృష్ణపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) నాయకులు యాసిన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్మికుడికి ఉన్నత చికిత్స అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కేకే 5 గని అధికారుల నుండి సేఫ్టీకి సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి, 11 మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కేంద్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు అక్బర్ అలీ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, కేకే 5గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు ఆంతోని దినేష్, గుమ్మడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసమే "నేతాజీ జీవితం అంకితం"...

### తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన సాంగ్...

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో

### నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



టైమ్స్ అఫ్ వార్త ుసిద్దిపేట జిల్లా ప్రతినిధి..

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో మంగళవారం రోజున నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని స్వామి మరియు మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోయిని స్వామి మాట్లాడుతూ... నేతాజీ జీవితం అందరికీ ఆదర్శమని అజాద్ హింద్ పౌజ్ స్థాపించి స్వతంత్ర సంగ్రామన్ని ఊరకలెత్తించిన వ్యక్తి నేతాజీ అనిఅన్నారు. జననమే కానీ మరణం తెలియని వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిగురు కొమరయ్య ఉపద్యక్షడు పులి రాజు యూత్ అధ్యక్షులు గాడిచర్ల సంపత్, కత్తి రాజ శేఖర్,బుర్ర రవి మద్దెల శేకర్ గాడిచర్ల శేకర్, రాజు ,జాగిరి సంతోష్ ,ఉత్కం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి ఎరుగని సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కేపీహెచ్ బి 5 వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.. నేతాజీ పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ముఖ్యంగా చెప్పుకునే పేరుల్లో సుబాష్ చంద్రబోస్ ఒక రని దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు , పోరాటాలుకూడా చేయాలి అంటూ గాంధీకి వ్యతిరేకంగా పోరుబాట పట్టి మిస్టరీగా చనిపోయిన నేతాజీ పుట్టినరోజు అని, నేతాజీ వర్ధంతి ఎరుగని జయంతి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , అన్నపురెడ్డి వెంకటస్వామి ,పసుపులేటి ప్రసాద్, సుబ్బు , సురేష్ ,సమ్మెట నరేంద్ర ,మధు ,కిరణ్ ,శేఖర్ ,హర్ష, శ్రీనివాస్ రావు , నాగయ్య , వీర మహిళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు ...

## నకిలీ పాస్‌పోర్ట్ జారీ కేసులో దర్యాప్తు ముమ్మరం

### 12 మంది నిందితులను అరెస్ట్ చేసిన సీఐడీ అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఆరు జిల్లాల్లో పాస్‌పోర్ట్ బ్రోకర్లను అరెస్ట్ చేసిన సీఐడీ..కరీంనగర్, హైదరాబాద్ నుంచి ఎక్కువ పాస్‌పోర్టులు పొందినట్లు గుర్తింపు.. పోలీస్ అధికారుల ప్రమేయంపై ఆరా తీస్తున్న సీఐడీ అధికారులు.. పలువురి ఎస్బీ, పాస్‌పోర్టు సిబ్బంది పాత్రపై సీఐడీ ఆరా.. ఇప్పటికే 92 మంది నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తింపు...

## మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా ఎన్నికవ్వడం ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందంగా ఉంది...

### అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నూతనంగా శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, కాంగ్రెస్ మహిళ నాయకురాలు శిరీష సత్తూర్ దంపతులు (డాక్టర్ సత్తూరు నవీన్ కుమార్ ) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన ఎలాంటి పదవులు ఆశించని మనిషి, పార్టీలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే మహేష్ కుమార్ గౌడ్ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలు తీర్చే దిశగా ఆయన కష్టపడతారని పేర్కొన్నారు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికవ్వడం పార్టీలోని ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలియజేశారు.

## మంత్రులను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తకుర్మ శివకుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



టిపిసిసి కార్యదర్శి, ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్ మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్త కుర్మ శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీమ్ లతో తెలంగాణ ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అబ్దుల్లాపూర్ మెట్ మండల సర్వసభ్య సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడి తమ నివేదికలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో మమతా బాయి,తహాసిల్దార్ రవీందర్,మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,వివిధ శాఖల మండల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-01-2024
10

# గంజాయి వంటి వ్యవస్థీకృత నేరాల కట్టడికి ప్రణాళిక

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ప్రత్యేక పోలీసు బృందాలు

విజబుల్ పోలీసింగ్ తో నేరాల నియంత్రణపై దృష్టి

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో పటిష్టంగా సిటీ పోలీసు యాక్టు అమలు

నేరసమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

చట్టవ్యతిరేక కార్యకలాపాలను చెక్ పెట్టేందుకు ప్రతేక చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు చాలా ముఖ్యమని, మత్తుపదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మాధకద్రవ్యాల సరఫరా మూలాలకు సంబంధించిన అన్ని అనుసంధానాలను గుర్తించి కట్టడి చేసేలా నిఘా వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో బహిరంగ మద్య పానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించే వారిపై సిటీ పోలీసు యాక్టు ఖచ్చితంగా అమలు చేసి కోర్టులో హాజరు పరచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పాత నేరస్తుల కదలికలను నిఘా పెట్టాలని తరచూ నేరాలు చేసే కరుడుగట్టిన నేరస్తులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. చోరి సొత్తు రికవరీపై సెంట్రల్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించాలని ఆదేశించారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, నాన్ బెయిలబుల్ వారంట్ ఎగ్జిక్యూట్ ,లోక్ అదాలత్ లో కక్షి దారులకు సత్వర న్యాయం, పరిష్కారాని తీసుకొవాల్సిన చోరవ పై సమీక్ష నిర్వహించారు. వివిధ కేసుల దర్యాప్తుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. విచారణలో వున్న గ్రేవ్ కేసుల వివరాలను, ఎస్.సి., ఎస్.టి. కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. విచారణ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పోక్సో కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, ఏసీపీలు గణేష్, ప్రసన్న కుమార్, హరికృష్ణ,భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, సారంగపాణి, కృపాకర్, రవి, శివరామయ్య, శంకర్, నర్సయ్య, సుశీల్ సింగ్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విజయ దుందుభి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో హయత్ నగర్ లోని శ్రీ చైతన్య విద్యాసంస్థ ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.ప్రశ్న అనే మాట మనిషి ఊహలకు రెక్కలు తొడిగితే విజ్ఞానం నేరుగా వచ్చి మనిషి ముందు మోకరిల్లుతుందని శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీమతి కిరణ్మయి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞానదాయకమైన అంశాలపై విద్యార్థులలో ఆసక్తిని రేకెత్తించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (కే.ఏ.టి లెవెల్ -2) లో 98 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 88 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అవార్డులు గెలుచుకున్నారనని,వారిలో నలుగురు విద్యార్థులు క్యాష్ అవార్డు సాధించగా మరో 48 మంది విద్యార్థులు మెడల్ తో పాటు సర్టిఫికెట్ కూడా పొందడం జరిగిందన్నారు. ఇందులో గణితం 31 ఫిజిక్స్ 28 కెమిస్ట్రీ 29 ఎంపిక కావడం జరిగిందని,రోజువారి తరగతుల బోధనతో సరిపెట్టుకోకుండా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి ప్రతిభను సమాజానికి చాటి చెప్పి వారిని మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకుగాను శ్రీ చైతన్య విద్యాసంస్థలు అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేస్తున్నాయన్నారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల కృషి ఫలితంగానే నేడు ఇంతమంది విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వచ్చిందన్నారు. విద్యార్థులను ముందుండి నడిపించడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటాయన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా చేయటానికి తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ పనిచేస్తుంటాయని, అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు ముందుకు రావాలని విద్యా సంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. ముఖ్యంగా అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి,వైస్ ప్రిన్సిపల్ శ్వేత,డీన్ మోహన్,ఏ.వో శేఖర్,ఇన్చార్జ్ ఉమాకాంత్,మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు మండల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ల పదవీకాలం ఫిబ్రవరి నెల ఒకటి తో ముగియనున్న సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండల ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్ మరియు మండల పరిషత్ పాలక వర్గం ఆధ్వర్యంలో ఈ రోజు ఆయా గ్రామ పంచాయతీ ల సర్పంచులను పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేయడం జరిగింది.గత 5 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి పాటు పడి మండల అభివృద్ధికి సహకరించినందులకు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండలం అభివృద్ధిలో గ్రామ సర్పంచుల పాత్ర కీలకమని,గ్రామ అభివృద్ధికి వారు చేసిన కృషి ఎనలేని దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బింగి దాస్ గౌడ్,వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి,ఎంపిటిసిలు, సర్పంచ్ లు,ఎంపిడిఓ మమతా బాయి,ఎంపిఓ వినోద,మండల కో ఆప్షన్ ఎండి గౌస్ భాషా,ఇతర మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశాలకు ఉత్తర్వులు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొత్త బాద్ మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశాలకు ఉత్తర్వులు జారీ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చలమోని పకీరయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024- 25 సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 22 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 7వ తేదీన పరీక్షలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా కూకట్పల్లి దీనబంధు కాలనీలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక అయోధ్యలో రామ మందిరం... రాములు కొండయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి దీనబంధు కాలనీలో అయోధ్యలో సీతారామ చంద్రుల స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా దీనబంధు కాలనీలో సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను, విశేష పూజలు, అనంతరం సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవం గా నిర్వహించారు. శతాబ్దాల కల సాకారం అయిన వేళ, భారతదేశం గర్వించదగ్గ విషయం. ఒక దేశానికి, జాతికి సొంతమయిన గ్రంథాలు ఉంటాయి. అలాంటి వాటిలో రామాయణం. ఒకటి, ఇంగ్లీషు వాడు వచ్చాక రాముడు ఒక పాత్ర అయ్యాడు కానీ అంతవరకూ రాముడు మనవెంట నడిచిన దేవుడు మనం విలువల్లో, వ్యక్తిత్వంలో పడిపోకుండా నిటారుగా నిలబెట్టిన ఆదర్శ పురుషుడు. అయినా మన మాటల్లో, చేతల్లో, ఆలోచనల్లో అడుగడుగునా - రాముడే. ఈ కార్యక్రమంలో సీతారామ కళ్యాణ మహోత్సవం జరిపించిన రాములు కొండయ్య, రవీంద్ర చారి, శ్రీధర్ రావు, బి సురేష్, గోవర్ధన్ చారి, దత్త రెడ్డి మహిపాల్ రెడ్డి, మదన్ మోహన్ చారి, శ్రీనివాస్ చారి, సుబ్రహ్మణ్య చారి, రమేష్ లాయర్, హరీష్ మధుసూదన్ రావు, భీమ్ రావు బిక్షపతి, రాజారాం అశోక్, నర్సింగ్ రావు పర్వతాలు యాదవ్, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా మంత్రి కొండా సురేఖను కలిసిన మహిళలు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా 42వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు దామర కొండ కరుణాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీగెలుపు కోసం పూర్తిస్థాయిలో కష్టపడి పనిచేసిన పార్టీ మహిళలు, నాయకురాలు మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల బోకెను అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ నాయకులు కానుగంటి పద్మవతి, చిట్ల హేమలత, భకీ కల్పన, బజ్జూరి రేణుక, అడుప లలిత, బజ్జూరి నిర్మల, చిట్ల సంధ్య, లావణ్య, భకి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నవీపేట్ మండలంలో రైస్ మిల్ పై సివిల్ సప్లై అధికారుల దాడులు.. కేసు నమోదు..

ఐదున్నర కోట్ల బియ్యం పక్కదారి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నవీపేట్ మండలంలోని అభంగ పట్నంలో గల ఓరైస్ మిల్ పై సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి తనిఖీలు చేయగా 26 వేల క్వింటాళ్ల ధాన్యము లోటు కనబడడంతో కేసు నమోదు చేశారు సివిల్ సప్లై అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ మండలంలోని అభంగ పట్నం గ్రామంలో గల యూనిస్ ట్రేడర్స్ రైస్ మిల్ యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా తాము తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వకపోవడంతో సివిల్ సప్లై అధికారులు అనుమానంతో దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో సుమారు ఐదున్నర కోట్ల విలువగల 26వేల క్వింటాళ్ల ధాన్యం లోటు కనబడినట్లు తెలుస్తోంది దీంతో సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దాడుల్లోసివిల్ సప్లయ్ డిస్టిక్ మేనేజర్ జగదీష్, డిటి అశ్వక్, సిఐ సతీష్,ఎస్ఐ యాదగిరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# గణిత టాలెంట్ టెస్ట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో దాగి ఉన్న గణిత ప్రతిభా పాట వాళ్లను వెలికితీయడానికి గణిత ప్రోగ్రాం బృందం ప్రతినిధులు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అందులో కొత్త మోడల్ స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు వి. వైశాలి, సౌమ్య ,ఐశ్వర్య ,అనే ముగ్గురు విద్యార్థినిలు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఒకటి, రెండు, మూడు, స్థానాలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చల మే ని పకీరయ్య మంగళవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కొనబాన్సువాడ హైస్కూల్ ప్రాంగణంలో ఈ నెల 19న మండల స్థాయి, 21న జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించగా అందులో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 29న నిజాంబాద్లో నిర్వహించే రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైనట్లు అనే పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రతినిధులు, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు.

# స్వయం ఉపాధితో మహిళాభివృద్ధి సాధ్యం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద, నల్లబెల్లి గ్రామాలలో గత వారం రోజులుగా కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న మహిళలను, ఇల్లంద గ్రామంలోని ఎంబ్రాయిడింగ్ సెంటర్ ద్వారా అధిక లాభాలు సంపాదిస్తూ, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందిన ఎంబ్రాయిడింగ్ సెంటర్లను కృషి విజ్ఞాన్ కేంద్ర గృహ విజ్ఞాన పరిశోధకురాలు డాక్టర్ అరుణ జ్యోతి, ఏఓ రామ్ నర్సయ్య బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని నైపుణ్యం గల శిక్షణతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కుట్టు శిక్షణలో అనేక రకాల ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇల్లందలో ఎంబ్రాయిడింగ్ ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, ఇతర మహిళలకు ఉపాధి కల్పిస్తున్న కొంగ రజిత, సరస్వతి సెంటర్లు ఇతర మహిళలకు ఆదర్శమని అభినందించారు. మహిళలకు వారంరోజుల కుట్టు శిక్షణ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా స్వయం ఉపాధిలో సక్సెస్ సాధించిన మహిళలు స్థాపించిన సెంటర్ల దగ్గరికి తీసుకురావడం చాలా సంతోషకరమని డాక్టర్ అరుణ జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రాజేందర్ రాథోడ్, నల్లబెల్లి ఆదర్శ సామాజిక ప్రగతి యువజన సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిడిపి ప్రణాళికలు పూర్తి చేయాలి

సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి, జీవనోపాదులను కల్పించుటకు తగిన ప్రణాళికలు రూపొందించి, ఫైనల్ గ్రామసభలలోపు జిపిలకు సమర్పించాలని డిఆర్డిఏ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ మణికంఠ కాకతీయ గ్రామైక్య సంఘాల నెలసరి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిఆర్డిఓ ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామైక్య సంఘాల ద్వారా సభ్యుల అవసరాలను, ఎన్ టైటిల్మెంట్, జీవనోపాదులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఫైనల్ గ్రామసభల కంటే ముందుగానే గ్రామ సంఘాల సహాయకులు జిపిడిపీల ప్రణాళికలను రూపొందించి, సంబంధిత గ్రామపంచాయతీలకు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామైక్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు అనిత, లక్ష్మి, శ్వేత, జయమ్మ, వివోఏలు రోజా, మమత, 35 స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత గ్రామాల తోడ్పాటుకు అందరూ కృషి చేయాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




హనుమకొండ హసన్ పర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో తల్లులకు, తండ్రులకు ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ, మై ఛాయిస్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమం, మానవ, బాలల అక్రమ రవాణా అంశాలపై మంగళవారం అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి హాజరై, మాట్లాడుతూ... గ్రామాలను సమస్యలు లేని సురక్షిత గ్రామాలుగా తీర్చి దిద్దడంలో తల్లితండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. మంచి లక్షణాలున్న తల్లితండ్రులు, బాలబాలికలు ఎలా ఉండాలో ఉండవలిసిన లక్షణాలను వివరించారు. సురక్షిత గ్రామాలుగా తీర్చి దిద్దడంలో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎఫ్.ఎం.ఎం. సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్, మండల కోఆర్డినేటర్ సుదర్శన్ లు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగని, బాల కార్మికులు లేని, బాలల పైన లైంగిక వేధింపులు జరుగని, మానవ, బాలల అక్రమ రవాణా జరుగని, గృహ హింసలు జరుగని ఒక ఆదర్శ వంతమైన సురక్షిత గ్రామం కొరకు గ్రామంలోని మహిళా, యువజన సంఘాలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సఖి సెంటర్ కేస్ వర్కర్లు హరిత, వినీలలు మాట్లాడుతూ కుటుంబాలలో జరిగే గృహహింసల గురించి వివరించారు. సమస్యల పరిష్కారం కొరకు హెల్ప్ లైన్ -181ను సంప్రదించాలని కోరారు. అనంతరం మంచి అవగాహన గల తల్లి ప్రతిజ్ఞను చదివించి సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్ లెట్స్ ను అందరికి అందజేశారు. పోలీస్-100, చైల్డ్ హెల్ప్ లైన్ -1098, సైబర్ నేరాలు -1930, గృహ హింస-181, నేషనల్ యాంటీ సెక్స్ ట్రాఫికింగ్ హెల్ప్ లైన్ - 18004198588 ల గురించి తెలిపారు. టెస్ట్ కాల్ లను మహిళలతో చేపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజని, భాగ్యలక్ష్మి, విమల, స్వరూప రాణి, మహేశ్వరీ, భవాని, ఉమాదేవి, ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి, తల్లులు, తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-01-2024


# సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే

## భ్రూణ హత్యలపై కఠిన చర్యలు
## డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటరమణ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణం, డీసీ తండాలో గర్భధారణ, పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక చట్టం, సేవలపైన జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడతూ....సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమే. స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని, నిజానికి పురుషులకంటే, స్త్రీ ఏవిషయంలోనూ తక్కువ కాదు. అన్ని రంగాలలో స్త్రీ పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు. అయినా మన సమాజంలో ఆడ శిశువుల పట్ల ఆదరణ సరిగా ఉండడం లేదు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాలలో ప్రైవేటు ఆసుపత్రుల వారు గర్భస్రావానికి పాల్పడుతున్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు అసాధారణ జన్యు పరిస్థితి గుర్తింపు చికిత్స కొరకు, రక్తంలోని ఎర్ర రక్తకణాల లోని అసాధారణ స్థితి గుర్తింపు, చికిత్స కొరకు లింగ సంబంధిత వ్యాధులు చికిత్సల కొరకు మాత్రమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించుకోవడానికి మాత్రమే చట్టం ఆమోదం తెలిపినది. చట్టపరిధిలో ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు అనవసరంగా చేసి గర్భములో ఉన్న శిశువు ఆడ, మగ అని తెలిపినట్లైతే వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని, వారిని చట్ట ప్రకారము శిక్షిస్తామని, వారి సర్టిఫికెట్ను రద్దుచేసి జైలుకు పంపవలసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా మొదటిసారి చట్టమును ఉల్లంఘిస్తే మూడు సంవత్సరాల జైలు రూ.10,000వేల రూపాయల జరిమానా, రెండవసారి చట్టమును ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల జైలు రూ.50 వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గర్భిణీ స్త్రీ ఆరోగ్య స్థితిని, ఆమె గర్భస్థితిని నిరంతరము పర్యవేక్షించి, ఎలాంటి అనవసరమైన అబార్షన్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా అనవసరమైన గర్భస్రావాలు చేసుకున్నట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు తెలిపి, వారిపైన చర్యలు తీసుకోవడానికి సహకరించాలని కోరారు. వరంగల్ జిల్లా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు మాట్లాడుతూ సమాజంలో స్త్రీలను తక్కువ అంచనావేసి, భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఆడపిల్ల అని తెలియగానే వారి కుటుంబము స్వర్గము నరకము అనే భ్రమలో ఉండి ఆడ శిశువుల మరణాలకు పాల్పడుతున్నారని తెలిపారు. జనానికి ఆడా,మగ భేదం లేకుండా శిశువు అనే భేదం లేకుండా అవగాహన కల్పించడంలో మా సంస్థ నిరంతరము అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నదని, లింగ వివక్షత లేకుండా, లింగవత్యాసం లేకుండా, అందరూ బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ, వర్ధన్నపేట సిడిపిఓ శ్రీదేవి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ జ్ఞానసుందరి, ఆరోగ్య పర్యవేక్షకులు, అంగన్వాడీ పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ ఎంజీఎంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఎన్నికల అధికారిగా మంగళవారం టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ ఎన్నికలను నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందంజలో ఉండాలని, అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నింటిని నూతన ప్రభుత్వం పరిష్కరించాలని, నూతన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్ మాట్లాడుతూ ఎంజీఎం నూతన కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం బలోపేతానికి ప్రతి ఉద్యోగి సంఘటితంగా పనిచేయాలని కోరారు. టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ అధ్యక్షులుగా బొమ్మగాని రవికుమార్, కార్యదర్శిగా కే.రవీందర్, కోశాధికారిగా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఉపేందర్, సుధామణి, యాదగిరి, అశోక్, భాస్కర్, ఇజాజ్బేగం, సంయుక్త కార్యదర్శులుగా రాజయ్య, స్వరూప, లింగమూర్తి, రవీంద్రనాథ్, శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోపి, కిషన్ నాయక్, అర్చన, సలీం, ప్రచార కార్యదర్శులుగా సుదర్శన్, ఉషారాణి, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా భరత్, భూషణ్, బిక్షపతి, పూర్ణచందర్ రెడ్డి, శ్రీనివాస్, రాంప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, యాకమ్మ, సంయుక్త కార్యదర్శి శ్రీ జ్యోతి నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమీలావతి, తిరుమల, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం బాధ్యులు మల్లేశం, శ్రీకాంత్, బిక్షపతి, అజయ్, ఎంజీఎం ఉద్యోగులు మధు, శ్రీకళ, సత్యనారాయణ, భరత్, చిరంజీవి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో తరహాలో ఆదాయ మార్గాలు

(మొదటి పేజీ తరువాయి)..



రవాణా శాఖ పనితీరును మెరుగుపరిచేందుకు ఇంకా ఆస్కారం ఉందని, అంతర్గత ఆదాయం వనరులు పెంపొందించుకునే మార్గాలను కూడా అన్వేషించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి ఆశించిన మేరకు రాబడులు లేనందున, వాస్తవ పరిస్థితిలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్టీసికి మరింత ఆదాయం వచ్చేలా కృషి చేయాలి: భట్టి

కార్పొరేషన్ నష్టాలను తగ్గించేందుకు ఆర్టీసి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్టీసి ఖర్చులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని, అలాగే మెట్రోరైలు తరహాలో ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వివిధ నమూనాలను అధ్యయనం చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆయన సూచించారు. బిసి రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరును మెరుగుపరిచేందుకు అధికారులు ప్రాధాన్యమివ్వాలని ఆయన ఆదేశించారు. చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంపొందించేందుకు వివిధ పథకాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆయన కోరారు. ఆర్టీసితో పాటు రవాణా శాఖ బిల్డింగ్స్కు సోలార్ పవర్ అమర్చే విషయమై అధికారులు ఆలోచించాలని డిప్యుటీ సిఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

## బ్యాంకు లోన్లు, కొత్త నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం చొరవ చూపాలి: మంత్రి పొన్నం

బడ్జెట్ కేటాయింపుల్లో రవాణా, బిసి శాఖలకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం విజయవతంగా కొనసాగుతుందని ప్రస్తుతం 80 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, రోజుకు 27 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని ఇది గతం కంటే ప్రతి రోజు 9 లక్షల మంది మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప ముఖ్యమంత్రి భట్టితో వెల్లడించారు. ఈ పథకం వల్ల ఆదాయం తగ్గి ఖర్చు పెరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగా అదనంగా కొత్త బస్సులకు ప్రభుత్వం సాయం చేయాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. బ్యాంకు లోన్లు, కొత్త నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బాండ్లు, పిఎఫ్, సిసిఎస్ బకాయిల చెల్లింపులపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం భట్టి విక్రమార్కను కోరారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం నుంచి ఆర్టీసీ ఉద్యోగులు నిరంతరంగా శ్రమిస్తున్నారని సమ్మక్క - సారక్క జాతర బిగ్ టాస్క్ అని ఆలోపు డిఏల బకాయిలపై ఉద్యోగులకు శుభవార్త చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు.

## ప్రతి నెల 01న ఆర్టీసి ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలి: మంత్రి పొన్నం

ప్రతి నెల ఒకటో తేదీన ఆర్టీసి ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలని, మహాలక్ష్మి విజయవంతానికి ప్రభుత్వం సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. కొన్ని బస్సులు బయట రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల తెలంగాణలో ఆదాయాన్ని కోల్పోతుందని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. రవాణా శాఖ నూతన భవన నిర్మాణాల కోసం యూజర్ చార్జెస్ వాడుకోవడానికి అనుమతి ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిప్యూటీ సిఎంకు విజ్ఞప్తి చేశారు. సమీక్షా సమావేశంలొ పాల్గొన్న రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు గారు ,రవాణా శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ద ప్రకాష్ గారు ఆర్టీసీ ఎండి సజ్జనార్ గారు ,ఇతర రవాణా శాఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులు..

## ఆర్టీసిలో రిక్రూట్మెంట్లు చేపట్టాల్సింది : మంత్రి పొన్నం

మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా చేయడం వల్ల కొత్త బస్సులను కొనుగోలు చేయల్సిన అవసరం ఏర్పడిందని అదేవిధంగా ఆర్టీసిలో రిక్రూట్మెంట్లు కూడా చేపట్టాలని డిమాండ్ ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసి సంక్షేమ శాఖ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కల్యాణలక్ష్మి, స్కాలర్షిప్లు, వివిధ వెనుకబడిన తరగతుల కార్పొరేషన్లకు ఆర్థిక సహాయం శాఖ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెనుకబడిన తరగతుల వారి కోసం ప్రతి స్టడీ సర్కిల్ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బిసి గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, ప్రస్తుతం సంవత్సరానికి 300 మందికి ఓవర్సీస్ స్కాలర్ షిప్ మంజూరు చేస్తుండగా వాటిని మరింత మందికి పెంచాలని ఆయన కోరారు. కుల వృత్తుల్లో ఉన్నవారికి స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చేందుకు అధ్యయనం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్లు, శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్రాజు, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బి. వెంకటేశం, రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్, ఆర్టీసి ఎండి సజ్జనార్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

(మొదటి పేజీ తరువాయి)..

తమ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని, తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కాగా వీరు బుధవారం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సీఎంతో భేటీపై వివరణ ఇవ్వనున్నట్లు సమాచారం. ఇలావుండగా తమ భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ నలుగురు ఎమ్మెల్యేలు మంగళవారం ఇంటెలిజెన్స్ ఏడీజీ శివధర్రెడ్డిని కూడా కలిశారు.

# దేవాలయ భూముల్లో కాటేజీలు

(మొదటి పేజీ తరువాయి)..



ఆహ్వానించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అటవీ సంపద, వన్య ప్రాణుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏజెన్సీ, అటవీ భూముల్లో గిరిజనులకు ఆర్థిక మేలు జరిగేలా ఆయుర్వేద సంబంధిత మెడిసినల్ ప్లాంటేషన్లను చేపట్టాలనీ, ఆయుష్ శాఖ, ఆయుర్వేద మందుల కంపెనీలతో మార్కెటింగ్ను అనుసంధానం చేయాలని సూచించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అన్యాక్రాంతమైన దేవుడి మాన్యాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణా భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. వన్యప్రాణుల దాడుల్లో ఎవరైనా మరణిస్తే పరిహారాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీలను తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. దేవాదాయ, అటవీ శాఖలకు బడ్జెట్ నిధులను ఉదారంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ అనిల్ కుమార్, అటవీశాఖ ప్రిన్సిపాల్ సీసీఎఫ్ డోబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖపై సమీక్ష

అదనపు ఆదాయం వచ్చేలా వినూత్న మార్గాలను అన్వేషించాలని రవాణా శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వంపై ప్రజల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. మంగళవారంనాడాయన ప్రీ బడ్జెట్ ప్రతిపాదనలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి కార్యక్రమం అమలులో ఆర్టీసీని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని చెప్పారు. రవాణా శాఖ పనితీరును మెరుగుపరచలాలనీ, అంతర్గత ఆదాయం, సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి ఆశించిన లేనందున, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించాల్సి ఉందన్నారు.ఆర్టీసీ పనితీరును ఆయన ప్రశంసించారు. మెట్రోరైలు తరహాలో ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు వివిధ నమూనాలతో అధ్యయనం చేయాలని సూచించారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరును మెరుగుపర్చాలనీ, చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంచేందుకు అధ్యయనం చేయాలని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంతో కొత్త బస్సులను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడిందనీ, అలాగే సంస్థలోరిక్రూట్మెంట్లు కూడా చేపట్టాల్సి ఉందని సమావేశంలో పాల్గొన్న రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం సంవత్సరానికి 300 మందికి ఓవర్సీస్ స్కాలర్ షిప్ మంజూరు చేస్తున్నారనీ, ఆ సంఖ్యను మరింత పెంచాలని కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బీ వెంకటేశం, రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా అయోధ్య

## బాల రాముడి దర్శనానికి పోటెత్తిన భక్తులు, తొలిరోజే దర్శనం చేసుకున్న 5లక్షల మంది

**అయోధ్య :** అయోధ్యలోని రామాలయం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. బాల రాముడి ప్రాణ ప్రతిష్టతో తెరుచుకున్న ఆలయం తలుపులు సోమవారం విఐపిల దర్శనాలకే పరిమితం కాగా మంగళవారం నుంచి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. దీంతో అర్ధరాత్రి నుంచే ఆలయ ప్రధాన ద్వారం వెలుపల వేచి ఉన్న భక్తులకు మంగళవారం ఉదయం నుంచి దర్శనానికి అనుమతి లభించింది. అయితే క్రమ క్రమంగా భక్తుల తాకిడి పెరిగిపోయి మధ్యాహ్నానికి ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. అయోధ్య పట్టణ భక్తజనసంద్రంగా మారిపోయి రామనామ స్మరణతో ఆధ్మాత్మిక వాతావరణం అలుముకుంది. ఉదయం 6 గంటల నుం చి సామాన్య భక్తులను ఆలయ సముదాయంలోకి అనుమతించడం ప్రారంభమైందని, మధ్యాహ్నం 2 గంటలకు దాదాపు 2.5 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని ఉంటారని అంచనా వేస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ తెలిపారు. మంగళవారం ఒక్కరోజే దాదాపు 5 లక్షల మంది భక్తులకు దర్శనం లభించినట్లు ఆయన తెలిపారు. ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముందురోజే అయోధ్య పట్టణాన్ని చేరుకున్న వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అర్ధరాత్రి నుంచే బారులు తీరారు. ఆలయ వెలుపల అనేక గంటలపాటు వారంతా వేచి నిలబడ్డారు. ప్రధాన ద్వారం లోపల నుంచి ఆలయం లోపలకు వెళ్లేందుకు భక్తులు అనేక ప్రయాసలు పడవలసి వచ్చింది. మధ్యాహ్నానికి ఆలయ వెలుపల భక్తుల సంఖ్య విపరీతంగా పెరగడం, కొందరు చేతిలో సూట్కేసు, చంకలో చంటిబిడ్డలతో ప్రధాన ద్వారం ఎదుట గుమికూడడంతో ఇసుకేస్తే రాలనంతగా రద్దీ పెరిగిపోయింది. బారికేడ్లను ఛేదించుకుని ఆలయం లోపలకు ప్రవేశించడానికి కొందరు భక్తులు ప్రయత్నించడంతో వారిని అదుపుచేయడానికి భద్రతా సిబ్బంది ప్రయాస పడాల్సి వచ్చింది. తొక్కిసలాటలో ఒక భక్తుడు స్పృహతప్పిపడిపోగా వెంటనే భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని వైద్య చికిత్స కోసం తరలించారు. 8 వేల మందికి పైగా ఉత్తర్ ప్రదేశ్ పోలీసు సిబ్బంది ఆలయం వద్ద భద్రతా విధులలో ఉన్నారని, అంతా అదుపులోనే ఉందని రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టర్ శిశిర్ తెలిపారు. డిజిపి ప్రశాంత్ కుమార్, ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ ప్రసాద్ ఆలయం లోపలే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఆయన చెప్పారు. భారీ రద్దీ కారణంగా ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు వస్తున్న వదంతులను అయోధ్య పోలీసులు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖండించారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంగళవారం అయోధ్య రామాలయాన్ని సందర్శించి భక్తులకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066